


# ప్రజా చైతన్యమే... లక్ష్యం
తెలుగు దినపత్రిక





ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010

Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.

సంపుటి:1 సంచిక:352 ఆదివారం 15-2-2026 పేజీలు : 8 వెల: 3/-

LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only





# తెలంగాణలో బిసివై ప్రభంజనం..

- పార్టీలోకి ప్రముఖ పారిశ్రామికవేత్త, సామాజికవేత్త తేజో విజయకుమారి
- అంతర్జాతీయ అనుభవం, సామాజిక సేవానిరతి కలిగిన నాయకులకు బిసివై సరైన వేదిక: బోడె రామచంద్రయాదవ్



**హైదరాబాద్: (లక్ష్యం ప్రతినిధి):** భారతచైతన్య యువజన (బిసివై) పార్టీ విస్తరణ రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ శరవేగంగా కొనసాగుతోంది. పార్టీ సిద్ధాంతాలకు, అధినేత బోడె రామచంద్రయాదవ్ నాయకత్వానికి ఆకర్షితులై, వివిధ రంగాలకు చెందిన నిపుణులు, సామాజికవేత్తలు, యువత పెద్ద ఎత్తున పార్టీలో చేరుతున్నారు. హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో, ప్రముఖ పారిశ్రామికవేత్త, సామాజికవేత్త తేజో విజయకుమారి, ఆమె అనుచరులతో పాటు, తెలంగాణలోని వివిధ జిల్లాలకు చెందిన యువత, మహిళలు భారీ సంఖ్యలో బిసివై పార్టీలో చేరారు. ఈ సందర్భంగా, పార్టీ జాతీయ అధ్యక్షులు బోడె రామచంద్రయాదవ్ వారికి సాదరంగా పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, మిడిల్ ఈస్ట్, యూరప్ వంటి ప్రాంతాలలో సప్లై చైన్ మేనేజ్‌మెంట్‌లో 15 ఏళ్లకు పైగా అపారమైన అంతర్జాతీయ అనుభవం కలిగి, "ఎయిఐ రోబోటిక్స్" మేనేజింగ్ డైరెక్టర్‌గా యువతకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఐఓటీలలో శిక్షణ ఇస్తున్న తేజో విజయకుమారి వంటి దార్శనికత కలిగిన నాయకులు పార్టీలోకి రావడం శుభపరిణామమని అన్నారు. వారి పారిశ్రామిక, సాంకేతిక పరిజ్ఞానం పార్టీకి, ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. అంతేకాకుండా, హైదరాబాద్ పీస్ అండ్ వెల్ఫేర్ కమిటీ ప్రెసిడెంట్‌గా 3000 మందికి పైగా వాలంటీర్లతో కలిసి శాంతిభద్రతల పరిరక్షణకు, "డ్రగ్ ఫ్రీ తెలంగాణ" కోసం పోలీసులతో కలిసి పనిచేయడం, కుటుంబ కలహాల పరిష్కారం, మహిళా భద్రత వంటి ఎన్నో సామాజిక కార్యక్రమాలలో ఆమె చూపిస్తున్న చొరవ అభినందనీయమని రామచంద్రయాదవ్ కొనియాడారు. పార్టీలో చేరిన తేజో విజయకుమారి మాట్లాడుతూ, బోడె రామచంద్రయాదవ్ గారి నాయకత్వంలోనే బీసీలకు, మహిళలకు, యువతకు నిజమైన న్యాయం జరుగుతుందని తాను బలంగా నమ్ముతున్నానని అన్నారు. సమాజంలో శాంతి స్థాపన, మహిళల హక్కుల పరిరక్షణ, యువతకు ఉపాధి అవకాశాల కల్పన వంటి అంశాలపై బిసివై పార్టీకి స్పష్టమైన వైఖరి ఉందని, అందుకే తాను ఈ పార్టీలో చేరానని తెలిపారు. తెలంగాణలో బిసివై పార్టీని క్షేత్రస్థాయి నుండి బలోపేతం చేయడానికి, పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడానికి తన వంతు కృషి చేస్తానని ఆమె స్పష్టం చేశారు









# సంపాదకీయం

## అమెరికా ఒత్తిడికి భారత్ తలొగ్గిందా


భారత్?అమెరికా మధ్య కుదిరిన మధ్యంతర వాణిజ్య ఒప్పందంతో భారత్‌పై అమెరికా టారిఫ్‌లు 18 శాతానికి తగ్గాయి. ఇక అదే సమయంలో అమెరికా భారత్‌పై మరో ఒత్తిడి పెంచింది. రష్యా నుంచి ఆయిల్ కొనుగోలు తగ్గించాలని ఆదేశించింది. భారత్‌తో సంబంధం లేకుండానే డొనాల్డ్ ట్రంప్.. భారత్ రష్యా నుంచి ఆయిల్ కొనుగోళ్లు తగ్గిస్తోందని ప్రకటించారు. అయితే దీనిపై భారత్ ఎలాంటి ప్రకటన చేయలేదు. మంత్రి పీయూష్ గోయల్ మాత్రం రష్యా ఆయిల్ కొనుగోలు ట్రేడ్‌లో భాగం కాదని ప్రకటించారు.భారత్?అమెరికా మధ్య ఇటీవల మధ్యంతర వాణిజ్య ఒప్పందం కుదిరింది. దానికి ముందు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై విధించిన 50% టారిఫ్‌లను 18%కి తగ్గించారు. వాణిజ్య ఒప్పందం తర్వాత ట్రంప్ కీలక ప్రకటన చేశారు. భారత్ రష్యా ఆయిల్ కొనుగోలు తగ్గించి అమెరికా, వెనెజువెలా నుంచి కొంటుందని ప్రకటించారు. దీనిపై భారత్ అధికారికంగా స్పందించకపోయినా, గణాంకాలు మార్పును నిర్ధారిస్తున్నాయి. పుతిన్ దీన్ని భారత నిర్ణయంగా గుర్తించారు.2025 డిసెంబర్‌లో రష్యా నుంచి 2.7 బిలియన్ డాలర్ల విలువైన ఆయిల్ దిగుమతి చేసుకుంది. నవంబర్‌లోని 3.8 బిలియన్ డాలర్ల విలువైన ఆయిల్ కొనుగోలు చేసింది. అంటే నెల రోజుల్లో ఆయిల్ దిగుమతి 27% తగ్గించింది. మొత్తం భారత ఆయిల్ దిగుమతిలో రష్యా వాటా 34% నుంచి 24.9%కి పడిపోయింది. 2024 డిసెంబర్‌తో పోల్చితే 15% కొనుగోలు తగ్గింది. 38 నెలలుగా రష్యా నుంచి జరుగుతున్న కొనుగోలులు ఇదే తక్కువ.అమెరికా నుంచి 2025 డిసెంబర్ దిగుమతులు 2024తో పోలిస్తే 31% పెరిగాయి. రష్యా నుంచి 15 శాతం తగ్గితే.. అమెరికా నుంచి దిగుమతి రెట్టింపైంది. వెనెజువెలా కూడా ప్రధానంగా చేరుతోంది. ఇది ట్రంప్ వాగ్దానాలకు సమానంగా ఉంది, కానీ ఆర్థిక లాభాలు ప్రశ్నార్థకం.రష్యా ఆయిల్ రవాణా ఖర్చు అమెరికా ఆయిల్ షిప్పింగ్ చార్జీలతో పోలిస్తే సగం ఉంటుంది. రష్యా నుంచి మనం రూపాయిల్లో కొనుగోలు (పెట్రో?రూపీ ఇన్వెస్ట్‌మెంట్) చేశాం. ఆ రూపాయలను కూడా రష్యా భారత్‌లోనే ఇన్వెస్ట్ చేసింది. అమెరికా నుంచి డాలర్లలోనే లావాదేవీలు జరుపుతున్నాం. ఇక అమెరికా నుంచి రవాణాకు భారత్ బ్యారెల్‌కు 4 నుంచి 5 డాలర్లు అదనంగా చెల్లించాలి. వెనెజువెలా ఆయిల్ కొటే బ్యారెల్‌కు 10 డాలర్లు అదనంగా ఖర్చు చేయాల్సి ఉంటుంది. రష్యా ఆయిల్ తక్కువగా వస్తున్నా.. అమెరికా ఒత్తిడి కారణంగానే మోదీ రష్యా ఆయిల్ తగ్గించి అమెరికా ఆయిల్ పెంచినట్లు చర్చ జరుగుతోంది.ఆయిల్ తగ్గుదల అమెరికా ఒత్తిడికి సూచన. తదుపరి రష్యా ఆయుధాలపై ఆంక్షలు, అమెరికా సామగ్రిని కొనుగోలు డిమాండ్ రావచ్చు. ఇది భారత విదేశాంగ వ్యూహాన్ని పరీక్షిస్తుంది.ఇదిలా ఉంటే భారత్‌కు రష్యా ఆయిల్ దిగుమతి తగ్గింది. 2024 డిసెంబర్‌తో పోల్చితే 2025లో 15% తగ్గుదల నమోదైంది. నవంబర్?డిసెంబర్ మధ్య 27% తగ్గుదల.నమోదైంది. ఇక ఇదే సమయంలో అమెరికా దిగుమతులు 31% పెరిగాయి. దీంతో భారత్ అమెరికా ఒత్తిడికి తలొగ్గుతోందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.రష్యా, ఇరాన్ నుంచి బ్యారెల్ ఆయిల్ రవాణాకు షిప్పింగ్ చార్జి ఒక డాలర్ ఖర్చు అయ్యేది. అమెరికా, వెనెజువెలా నుంచి రవాణ చేయడానికి 3 నుంచి 5 డాలర్లవరకు కర్చు చేయాల్సి వస్తుంది. దీంతో భారత్‌పై రవాణా భారం మూడు రెట్లు పెరుగుతుంది. ఇక రష్యా, ఇరాన్ నుంచి భారత్ రూపాయల్లోనే ఆయిల్ కొనుగోలు చేస్తోంది. అమెరికా నుంచి కొనాలంటే డాలర్లలో కొనాలి. రష్యా రూపాయలను భారత్‌లోనే పెట్టుబడి పెట్టేలా రిజర్వు బ్యాంకు అవకాశం కల్పించింది. దీంతో మన దేశంలో పెట్టుబడులు పెరిగాయి.డాలర్‌లో కొనుగోళ్లు రూపాయి విలువపై ఒత్తిడి పెంచుతాయి. రష్యా వ్యవస్థ ఉపాధి అవకాశాలు, ఆర్థిక ప్రవాహాన్ని పెంచుతుంది. అమెరికా మార్పు దీర్ఘకాలిక ఖర్చులు పెంచి, ఆర్థిక సమతుల్యాన్ని భంగపరుస్తుంది.ఆయిల్ మార్పు భవిష్యత్ ఆయుధ కొనుగోళ్లలో అమెరికా ఒత్తిడికి దారితీస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇరాన్ ఆంక్షల్లా రష్యా మార్పు భారత వ్యూహాత్మక స్వాతంత్ర్యాన్ని పరిమితం చేస్తుంది. చైనా, యూరప్ కొనుగోళ్లు కొనసాగుతుంటే భారత్ పై మాత్రమే అమెరికా ఒత్తిడి చేయడం గమనార్హం.స్వాతంత్ర్య నిర్ణయాలు ఆర్థిక ఒత్తిడికి గురవకూడదు.రష్యా ఆధారం తగ్గడం ధరల పెరుగుదలకు దారితీస్తుంది. ఆత్మనిర్భర్ ఎనర్జీ, వైవిధ్యమైన మూలాలు అవసరం. అమెరికాకు పూర్తి తలొగ్గడం దీర్ఘకాలిక ప్రమాదం. సమతుల్య వాణిజ్యం, ఆర్థిక స్వాతంత్ర్యం కీలకం.

## పవన్, లోకేష్ శాఖలకు ఏపీ బడ్జెట్‌లో చేసిన కేటాయింపులు ఇవే!

విజయవాడ, ఫిబ్రవరి 14 (లక్ష్యం న్యూస్)

ఆంధ్రప్రదేశ్‌లో డిప్యూటీ సీఎంగా ఉన్న పవన్ కల్యాణ్ పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖలతోపాటు అటవీ, పర్యావరణ, శాస్త్రసాంకేతిక శాఖలను పర్యవేక్షిస్తున్నారు. లోకేష్ విద్యారంగంతోపాటు, ఐటీ శాఖను చూస్తున్నారు. మరి ఈ శాఖలకు కేటాయింపులు ఎలా ఉన్నాయో చూద్దాం. విద్య అనేది కేవలం భవనాలు, పాఠ్య ప్రణాళికలు లేదా పరీక్షలకే పరిమితం కాదని, బిడ్డకు మంచి భవిష్యత్ భరోసా ఇవ్వడమే ప్రధాన లక్ష్యమని అన్నారు. పిల్లలు గ్లోబల్ స్థాయిలో పోటీ పడగల నైపుణ్యాలతో సిద్ధమవుతున్నారని అన్నారు. 2019-24 మధ్య కాలంలో విద్యావ్యవస్థ తీవ్రమైన విద్య, సంస్థాగత వెనుకబాటుకు గురైందని అన్నారు. సమగ్ర ప్రణాళిక లేకుండా చేపట్టిన సంస్కరణలు గందరగోళాన్ని సృష్టించాయని అన్నారు తొందరపాటు నిర్ణయంతో వెయ్యి పాఠశాలలను సీబీఎస్ఈ విధానానికి మార్చడం వల్ల సుమారు 90 శాతం విద్యార్థులు ఉత్తీర్ణులు కాలేకపోయారని గుర్తు చేశారు. నాడు నేడు కార్యక్రమంలో చేపట్టిన 7, 876 కోట్లు పనులు పాలనా వైఫల్యాల వల్ల అసంపూర్తిగా మిగిలిపోయాయని అన్నారు. సూపర్ సిక్స్ హామీలలో భాగంగా ప్రతి విద్యార్థికి ఏటా 15000 అందజేస్తున్నారు. దీని వల్ల 67, 27 లక్ష మంది విద్యార్థులకు మేలు జరుగుతోంది. పరిపాలన పారదర్శకతను మెగా పేరెంట్ టీచ్ సమావేశాలు, పాఠశాల స్టార్ రేటింగ్ వ్యవసస్థ, సమాజ భాగస్వామ్యం ద్వారా బలోపేతం చేశామన్నారు. అనేక సంవత్సరాలుగా వేలాది ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉండేవని అన్నారు. మెగా డీఎస్సీ ద్వారా నోటిఫై చేసిన 16, 347 పోస్టుల్లో 15, 941 ఉపాధ్యాయ పోస్టులను విజయవంతంగా భర్తీ చేశామన్నారు. భవిష్యత్ ఉపాధి అవసరాలకు అనుగుణంగా సమగ్ర నైపుణ్యాభివృద్ధి వ్యవస్థ రూపొందిస్తున్నామన్నారు. విద్య పరిశ్రమలు, అభివృద్ధి చెందుతున్న సాంకేతిక రంగాల మధ్య సమన్వయంపై దృష్టి సారిస్తున్నామని తెలిపారు. ప్రత్యక్ష అనుభవాన్ని కల్పించేందుకు అన్ని ప్రభుత్వ ఐటీఐలు 167 పరిశ్రమ భాగస్వాములతో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నాయని వివరించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 9,188 మంది శిక్షణార్థులు పరిశ్రమల్లో ప్రత్యక్ష శిక్షణ పొందగా, ప్రభుత్వ ఐటీఐ విద్యార్థుల్లో 98 శాతం మంది నియామకాల లేదా అప్రెంటిస్ అవకాశాలను పొందారని ప్రకటించారు. మరింత మంచి చేసేందుకు ఈ సారి పాఠశాల విద్యాశాఖకు 32, 308 కోట్లు, అందులో ప్రజా పాఠశాలల మౌలిక వసతుల సమగ్రాభివృద్ధికి 15, 00కోట్లు, ఉన్నత విద్యాశాఖకు 2,567 కట్లు, నైపుణ్యాభివృద్ధి, శిక్షణ శాఖకు 12, 32కోట్లు కేటాయించారు. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధికి భారీ కేటాయింపులు పవన్ కల్యాణ్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ ముఖ చిత్రం రూపాంతరం చెందుతోందని అన్నారు. పవన్ చేపట్టిన కార్యక్రమాలు మరింత ముందుకు తీసుకెళ్లేందుకు బడ్జెట్‌లో 22, 942 కోట్లను కేటాయించారు. పర్యావరణ, అటవీ విజ్ఞాన శాస్త్రానికి ఇచ్చిన కేటాయింపులు ఇవే గత ప్రభుత్వం వైఫల్యాలు కారణంగా ఎర్ర చందనం అక్రమ రవాణా అక్రమ గనుల తవ్వకం, అటవీ భూముల ఆక్రమణ వంటి ఘటనలు చోటు చేసుకున్నాయి. ఏపీని హరిత ఆంధ్రప్రదేశ్‌గా మార్చేందుకు 2030 నాటికి 37శాతం 2047 నాటికి 50 శాతం పచ్చదనం సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. వ్యూహాత్మక పర్యావరణ రక్షణ వలయంగా గ్రీన్ కవర్ వాల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్‌ను అమలు చేయనున్నామని వివరించారు. అందుకే ఈ డిపార్ట్‌మెంట్‌కు 714 కోట్లు కేటాయించారు.

## నసీర్ జన్మదిన వేడుకలునిర్వహించిన బీసీ సెల్




గుంటూరు ఫిబ్రవరి 14 (లక్ష్యం న్యూస్) తూర్పు నియోజకవర్గం బిసి సెల్ అధ్యక్షులు తాడిబోయిన శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శనివారం తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ జన్మదిన వేడుకలు ఆయన కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ఎమ్మెల్యే బర్త్ డే కేక్ ను తెలుగు తమ్ముళు కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు.ఆయన నిండా నూరేళ్లు ఆయురారోగ్యాలతో పాటు అష్టైశ్వర్యాలతో తులతూగాలని ఆకాంక్షించారు. రాజకీయంగా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అభిలషించారు

## ఈ బడ్జెట్ ద్వారా భవిష్యత్తుపై నమ్మకం.. మంత్రి కొలుసు పార్థసారథి

**అమరావతి లక్ష్యం న్యూస్**

గత ప్రభుత్వం వారసత్వంగా వదిలిపెట్టిన రూ.10 లక్షల కోట్ల అప్పుల భారాన్ని అధిగమిస్తూ, అభివృద్ధి, సంక్షేమం మరియు రైతు భరోసాకు ప్రాధాన్యత ఇచ్చిన 2026-27 బడ్జెట్‌ను స్వాగతించారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో,ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ గారి సారథ్యంలో ప్రతి సంవత్సరం ఆర్థిక పరిస్థితి మెరుగు పరుచుకుంటూ ముందుకు సాగుతున్న కూటమి ప్రభుత్వం ఈ బడ్జెట్ ద్వారా భవిష్యత్తుపై నమ్మకం కల్పిస్తోందని ఆయన తెలిపారు.ఆర్థిక క్రమశిక్షణ విషయంలో గత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో 4.41 శాతంగా ఉన్న రెవెన్యూ లోటు ఇప్పుడు 1.11 శాతానికి తగ్గించడం, ద్రవ్యలోటు 3.84 శాతానికి నియంత్రించడం రాష్ట్ర ఆర్థిక పురోగతికి స్పష్టమైన సూచికలని మంత్రి వివరించారు. మూలధన వ్యయం విషయంలో గత ప్రభుత్వం రూ.27,000 కోట్లు మాత్రమే ఖర్చు చేయగా, ఈ బడ్జెట్‌లో రూ.48,697 కోట్లు ప్రతిపాదించడం రోడ్లు, నీటిపారుదల ప్రాజెక్టులు, పంచాయతీరాజ్ మరియు ఆర్ అండ్ బి రోడ్ల నిర్మాణానికి పెద్ద ఊతమిస్తుందని ఆయన అన్నారు.నీటిపారుదల రంగంలో గత ప్రభుత్వం రూ.10,969 కోట్లు కేటాయించగా ఈ ప్రభుత్వం రూ.18,229 కోట్లు ప్రతిపాదించడం ద్వారా గత ప్రభుత్వం పూర్తి చేయని చింతలపూడి లాంటి ప్రాజెక్టులు 2026-27లో ప్రారంభించే దిశలో అనుమతులు సాధించే విషయంలో




ముందడుగు పడిందని మంత్రి తెలిపారు. రాయలసీమ అభివృద్ధికి నల్లమల్ల సాగర్ ప్రాజెక్టు చేపట్టడం, రూ.30,000 కోట్లతో హార్టికల్చర్ హబ్ ఏర్పాటు చేయడం కరవు ప్రాంతాన్ని సస్యశ్యామలంగా మార్చే చారిత్రాత్మక నిర్ణయాలని ఆయన పేర్కొన్నారు.సంక్షేమ రంగంలో గత ప్రభుత్వం మొత్తం రూ.51,292 కోట్లు కేటాయించగా, ఈ ప్రభుత్వం బీసీ, ఎస్సీ, మైనారిటీ, మహిళా సంక్షేమ కార్యక్రమాలకు కలిపి రూ.91,529 కోట్లు ప్రతిపాదించడం సంక్షేమంలో నిజమైన నిబద్ధతకు నిదర్శనమని మంత్రి వివరించారు. గత ప్రభుత్వం 43 లక్షల మందికి అమ్మ ఒడి ఇవ్వగా, ఈ ప్రభుత్వం 67.27 లక్షల మంది విద్యార్థులకు తల్లికి వందనం అందిస్తోందని ఆయన తెలిపారు.ఎన్షన్ విషయంలో గత ప్రభుత్వం రూ.3,000 ఇస్తామని హామీ ఇచ్చి అయిదేళ్ళు చివరిలో మాత్రమే అమలు చేయగా, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే హామీ ప్రకారం రూ.4,000 పెన్షన్ అమలు చేయడంతోపాటు అధికారంలో లేని రెండు నెలలకు కూడా చెల్లించిందని మంత్రి పేర్కొన్నారు. ధరల స్థిరీకరణ నిధి విషయంలో గత ప్రభుత్వం రూ.7,500 కోట్లు కేటాయించి కేవలం రూ.880 కోట్లు మాత్రమే ఖర్చు చేయగా, కూటమి ప్రభుత్వం రూ.300 కోట్లు కేటాయించి రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని రూ.1,220 కోట్లు ఖర్చు చేయడం ఈ ప్రభుత్వానికి రైతుల పట్ల ఉన్న చిత్తశుద్ధిని చాటుతుందని ఆయన తెలిపారు. జల జీవన్ మిషన్‌కు గత ప్రభుత్వం రూ.27,000 కోట్లు కేటాయించి కేవలం రూ.2,000-2,500 కోట్లు మాత్రమే ఖర్చు చేయగా, ఈ ప్రభుత్వం రూ.4,800 కోట్లు కేటాయించి కేంద్ర ప్రాయోజిత పథకాన్ని పూర్తిగా వినియోగించుకుంటోందని ఆయన తెలిపారు.అమరావతి రాజధాని నిర్మాణానికి రూ.57,868 కోట్ల విలువైన పనులకు పరిపాలన అనుమతి ఇవ్వడం జరిగిందని తెలిపారు.గృహనిర్మాణ రంగానికి రూ.6,250 కోట్లు కేటాయించడం ద్వారా ఇల్లు లేని ప్రతి పేదవారికి ఇంటి స్థలంతో సహా ఇల్లు నిర్మించే ముఖ్యమంత్రి లక్ష్యం సాకారమవుతోందని పార్థసారథి మంత్రి వివరించారు. ఈ సమగ్ర మరియు జవాబుదారీ బడ్జెట్ రాష్ట్ర భవిష్యత్తుకు పటిష్టమైన పునాది వేస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

## మరోసారి బడ్జెట్లోనిరుద్యోగులకు వంచన

గుంటూరు ఫిబ్రవరి 14 (లక్ష్యం న్యూస్) అధికారమే పరమావధిగా నారా లోకేష్ గారి యువగళం పాదయాత్రలో అనేక సభలలో నిరుద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ అధికారంలోకి వస్తే జనవరిలో జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని,నిరుద్యోగులకు 3000 రూపాయలు నిరుద్యోగ భృతి అందించి ప్రోత్సహిస్తామని హామీ ఇచ్చి అసెంబ్లీలో జరిగిన బడ్జెట్ సమావేశాల్లో నిరుద్యోగ భృతికి నిధులు కేటాయించకపోవడం నిరుద్యోగం మోసం చేయడమే అని



ఏఐవైఎఫ్ రాష్ట్ర నేత వలి తెలిపారు.రెండు సంవత్సరాలుగా నిరుద్యోగులు ఎదురు చూపులు చూస్తున్నారని ,రాష్ట్రం లో నిరుద్యోగుల తల్లి తండ్రులు వేలాది రూపాయలు కోచింగ్ సెంటర్ లకు కట్టలేక, ఉద్యోగాలు రాక నిరుద్యోగులు తీవ్ర ఆవేదన చెందుతున్నారని అన్నారు మంత్రి నారా లోకేష్ ,కూటమి ప్రభుత్వం మాత్రం తమ అనసూయులకు, తమ రాజకీయ నిరుద్యోగులకు వివిధ కార్పొరేషన్ ,చైర్మన్,డైరెక్టర్ పదవులు ఇచ్చుకున్నారని విమర్శించారు

## కొత్తపేట శివాలయంలో ఈనెల 25న అమ్మవారి విగ్రహ ప్రతిష్ట

గుంటూరు ఫిబ్రవరి 14( లక్ష్యం న్యూస్) కొత్తపేట శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత శ్రీ ఉమామహేశ్వర వారి దేవస్థానంలో నేడు మహాశివరాత్రి విశేష పూజలు వైభవంగా జరగనున్నాయి. అలాగే ఈనెల 25న ఆలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం వైభవంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా కొత్తపేట శివాలయంలో ఆలయ కమిటీ చైర్మన్ సాయి, ఆలయ ఈవోవీరారెడ్డి మీడియాతో మాట్లాడారు. మహా శివరాత్రి ఉత్సవాలను ఆదివారం వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామన్నారు. ముఖ్యంగా క్యూలైన్లతో పాటు తీర్థప్రసాదాలు భక్తులకు అందుబాటులో ఉంచుతున్నామన్నారు. దైవదర్శన కార్యక్రమం సజావుగా నిర్వహించి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నమని వెల్లడించారు. 25న జరిగే అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపనకు యావత్ భక్తులు హాజరై జయప్రదం చేయాలని కోరారు. పదివేల మంది భక్తులకు అన్నదాన



కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. మహాశివరాత్ ఉత్సవాల్లో భక్తులంతా పాల్గొని శ్రీ బాల త్రిపుర సుందరి సమేత ఉమామహేశ్వర స్వామి దివ్య ఆశీస్సులు పొందాలని ఆలయ కమిటీ చైర్మన్సాయి, ఈవో వీరారెడ్డి కోరారు.

## దైవ సేవకులు దావులూరి నాగేశ్వరరావు (పెద్దన్న రెండు వేలు ఆర్థిక సహాయం

### - పల్నాడు జిల్లా పాస్టర్ ఫెలోషిప్ బిషప్ నందమూరి క్రిష్టర్


**నాదెండ్ల,ఫిబ్రవరి -14 (లక్ష్యం న్యూస్)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పాస్టర్స్ ఫెలోషిప్ కు అనుబంధంగా పల్నాడు జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు నందమూరి క్రిష్టర్ పనిచేయడం జరుగుతుంది. చిలకలూరిపేట నియోజకవర్గ నాదెండ్ల మండలం నందు ఎల్-షడ్డాయ్ పాస్టర్స్ ఫెలోషిప్ లో దైవ సేవకులుగా పాస్టర్ దావులూరు నాగేశ్వరరావు (పెద్దన్న) పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు నందమూరి క్రిష్టర్ నేతృత్వంలో దావులూరి నాగేశ్వరరావు (పెద్దన్న ) కు రెండు వేలు రూపాయలు ఆర్థిక సహాయం అందించడం



జరిగింది.ఈ కార్యక్రమంలో నాదెండ్ల మండల ఫెలోషిప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చలమా ఆశీర్వాదం, కమిటీ సభ్యులు లేవిబాబు, యేసుబాబు,బాబూరావు, పేతురు తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా పాకల బీచ్ ఫెస్టివల్




**టంగుటూరు కొండేపి ప్రకాశం బ్యూరో ఫిబ్రవరి 14 లక్ష్యం న్యూస్:**

ప్రతిష్టాత్మక పాకల బీచ్ ఫెస్టివల్ ను, ఆనందోత్సాహాల మధ్య ఘనంగా ప్రారంభమైంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంవారు, టూరిజం శాఖ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో ఫెస్టివల్ ప్రారంభించేందుకు అధికారులు, ప్రజా ప్రతినిధులు, అహర్నిశలు శ్రమించారు. సందర్శకుల కోసం హెలికాప్టర్ రైడ్, స్పీడ్ బోట్ రైడ్, సాంస్కృతిక కళాకారుల ప్రదర్శన వేదిక, బీచ్ కబడ్డీ, బీచ్ వాలీబాల్, చవులూరించే తినుబండారాలు, కనులు మిరిమిట్లు గొలిపే లేజర్ షోలు, ఇలా సందర్శకులను కట్టిపడేసే ప్రదర్శనలతో ఎంతో ప్రతిష్టాత్మకంగా పాకల బీచ్ ఫెస్టివల్ ను ఘనంగా ప్రారంభించారు.

**వివరాల్లోకి వెళితే**

ప్రకాశం జిల్లాలో సింగరాయకొండ మండలంలో పాకల బీచ్ ఫెస్టివల్స్ సందర్భంగా ఈరోజు సముద్రంలో బోట్ రైడింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించి బోట్లో ప్రయాణించిన ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ, రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ షేక్ రియాజ్ ప్రకాశం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ముప్పవరపు సుచిత్ర జనసేన పార్టీ కొండపి నియోజకవర్గం సమన్వయకర్త కనపర్తి మనోజ్ కుమార్ తదితరులు ఉన్నారు.

# శ్రీ వనదుర్గదేవీ అలంకారములో శ్రీ భ్రమరాంబదేవి అమ్మవారు







**పెదకాకాని, ఫిబ్రవరి 14. లక్ష్యం న్యూస్**

పెదకాకానిలోని శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థానము నందు శ్రీ మహాశివరాత్రి కళ్యాణ బ్రహ్మోత్సవముల 3వ రోజు శనివారము శ్రీభ్రమరాంబ అమ్మవారు శ్రీ వనదుర్గదేవిగా భక్తులు దర్శించుకున్నారు.ఉదయం గం. 5.00 లకు సుప్రభాతసేవ, మహా హారతులతో మొదలై శ్రీ స్వామి వారికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకములు, అమ్మవారికి కుంకుమ పూజలు సాయంత్రం గం.5.00 నుండి నిత్యోపాశన, గ్రామబలిహారణ, పంచహారతులు సాయంత్రం 6.00 లకు శ్రీ స్వామి వారిని ప్రత్యేకముగా పూలతో అలంకరించిన మయూర వాహనముపై గ్రామోత్సవమును మేళతాళములతో పెదకాకాని పుర వీధులలో అత్యంత వైభవోపేతముగా జరిగింది. భక్తులు, పెదకాకాని గ్రామ ప్రజలు గ్రామెత్సవము నందు శ్రీ స్వామి, అమ్మవార్లను భక్తి శ్రద్ధలతో దర్శించుకున్నారు.

శనివారము సాంస్కృతిక కార్యక్రమములలో భాగముగా యస్. నాగమల్లేశ్వరి భాగవతారణి, వినుకొండ వారిచే హరికథ కాలక్షేపము, శ్రీ సత్యకృష్ణ కూచిపూడి కళా నిలయం, కూచిపూడి వారిచే కూచిపూడి నృత్యం, చింతా వెంకట దుర్గా ప్రసాద్, విజయవాడ వారిచే మోహినీ భస్మాసుర పూర్తి నాటకం మొదలైన సాంస్కృతిక కార్యక్రమము భక్తులను రంజింపచేసినవి.

మహాశివరాత్రి పర్వదినమున తెల్లవారుజామున 3 గం. నుండి దర్శనమునకు అనుమతి

దేవదాయశాఖ ఉన్నతాధికారుల ఆదేశములు ప్రకారము మహాశివరాత్రి పర్వదినము ఆధివారం తెల్లవారుజామున 2-30 గంటలకు అర్చక స్వాములచే శ్రీ మూలవిరాట్ స్వామి వారి ప్రత్యేక అభిషేకము జరిపి అనంతరం గం.3.00 నుండి భక్తులకు దర్శనమునకు అనుమతించుట జరుగునని మరియు భక్తులకు మూలవిరాట్ స్వామి వారి అభిషేకములు పూర్తిగా నిలుపుదల చేసినట్లు, శ్రీ స్వామివారి మూలవిరాట్ దర్శనము, అభిషేక మండపము నందు నిర్వహించు రూ.100/-లు అభిషేకములు, రాహు-కేతు పూజలు మినహా అన్నీ అర్జిత సేవలు నిలుపుదల చేసినట్లు ఆలయ ఉపకమీషనరు తెలిపారు.

మహాశివరాత్రి పర్వదినమున శ్రీ స్వామి వారి దర్శనార్థము విచ్చేయు వృద్దులు, వికలాంగులు, చంటిపిల్లల తల్లులకు దేవస్థానము వారు ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలము (యాగంటి అపార్ట్మెంట్) వద్ద నుండి ఆలయము వరకు ఉచితముగా వాహన సర్వీసును దేవస్థానము వారు ఏర్పాటు చేసినట్లు మరియు చంటి పిల్లలకు తల్లి పాలు ఇచుటకు ఆలయ ప్రాకార మండపములో ప్రత్యేక వసతి ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

మహాశివరాత్రి పర్వదినము శ్రీభ్రమరాంబ అమ్మవారు శ్రీ స్వర్ణ కవచాలంకృత భ్రమరాంబ అలంకారములో భక్తులను అనుగ్రహిస్తారు. శివరాత్రి పర్వదినమున రాత్రి 11.00 లకు లింగోద్భవకాలమున స్వామి వారికి ఏకాదశ ద్రవ్యములతో రుద్రాభిషేకము జరుగనని మరియు 12.00 లకు గజవాహనముపై ఎదుర్కోలోత్సవము తెల్లవారుజామున గం.2.00 లకు శ్రీ గంగా భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వారి దివ్య కళ్యాణము అత్యంత వైభోపేతముగా జరుగునని ప్రముఖ కళ్యాణ వ్యాఖ్యాత శ్రీ పుల్లాభట్ల వెంకటేశ్వర్లు గారిచే కళ్యాణ వ్యాఖానము చేయబడునని తెలిపినారు.

బ్రహ్మోత్సవముల 4వ రోజు ఆధివారము మహాశివరాత్రి పర్వదినమున శ్రీ భ్రమరాంబ అమ్మవారు శ్రీ స్వర్ణ కవచాలంకృత భ్రమరాంబ దేవిగా అలంకారముగా దర్శనమిస్తారని, కావున భక్తులు అధిక సంఖ్యలో శ్రీ స్వామి, అమ్మవార్లను దర్శించుకొనవలసినదిగా ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్, ధర్మకర్తలమండలి ఛైర్మన్ కోసూరు పూర్ణచంద్రరావు, సభ్యులు భక్తులకు విజ్ఞప్తి చేసినారు.

# ఉచిత కోటి కుంకుమార్చన మహోత్సవం




**కొల్లిపర ఫిబ్రవరి 14 (లక్ష్యం న్యూస్)**

మండలంలోని కుంచవరం గ్రామంలో వేంచేసి ఉన్న వారాహి దేవి అమ్మవారి దేవస్థానంలో పెనుగొండ క్షేత్ర పీఠాధిపతి పూజ్య శ్రీ ప్రజ్ఞానంద సరస్వతి(బాల స్వామి) ప్రత్యక్ష పర్యవేక్షణలో ఈ రోజు ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణతో కోటి కుంకుమార్చన నిర్వహించారు. లోక కళ్యాణార్థం, విశ్వశాంతి, ఆయురారోగ్యం, స్త్రీల సౌభాగ్యం, వ్యాపార వ్యవసాయ, విద్యా ఉద్యోగ, వివాహ, సంతాన ప్రాప్తి కొరకు ఉచిత కోటి కుంకుమార్చనలో భక్తుల స్వహస్తాలతో కోటి కుంకుమార్చన పూజలు జరిగాయి. కోటి కుంకుమార్చనపూజా కార్యక్రమంలో ఈ రోజు 4వ రోజు ముఖ్య అతిథిగా అన్నదాన చితంబర శాస్త్రి, ప్రముఖ టీవీ ఆధ్యాత్మిక ప్రచురణ కర్త హనుమాన్ స్థాపకులు మాట్లాడుతూ వారాహి దేవి యొక్క విశిష్టతలు, కోటి కుంకుమ యొక్క విశిష్టతలు భక్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు తన్నీరు శ్రీనివాసరావు, నాగమల్లేశ్వరి దంపతులు, ఎస్వీ యోగా కన్వీనర్ ముద్దాభక్తుని రమణయ్య, గోపు ప్రభారాణి, గోపు రామకృష్ణ, తిరుమల తిరుపతి దేవస్థానం దాసాంజనేయ ప్రాజెక్ట్ కృష్ణ, గుంటూరు జిల్లాల అధ్యక్షులు శ్రీనివాసులు, శ్రీమతి ఉమారాణి, శ్రీమతి పసుపులేటి సావిత్రి, చుండూరు ఉమామహేశ్వర రావు, మహిళా భక్తులు, హైదరాబాద్ , విజయవాడ, గుంటూరు పరిసర ప్రాంతాల నుండి మహిళా భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించి, కోటి కుంకుమార్చన లో పాల్గొని, తీర్థ, ప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులైనారు.



# మచిలీపట్నం వైజేఆర్‌డీఎంఎస్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ విభాగం నిర్వహిస్తున్న ఏడు రోజుల ప్రత్యేక శిబిరం

**మచిలీపట్నం ఫిబ్రవరి 14 లక్ష్యం న్యూస్**

ఫిబ్రవరి 09, 2026న ప్రారంభమైన ఈ శిబిరం ఫిబ్రవరి 15, 2026న ముగియనుంది.కళాశాల ఎన్ఎస్ఎస్ డా. అబ్దుల్ నబి ఆధ్వర్యంలో మొత్తం 50 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొని గ్రామాభివృద్ధి కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్నారు.శిబిరం తొలి రోజు గ్రామ సర్వే మరియు ప్రారంభోత్సవ కార్యక్రమాలతో ప్రారంభమైంది. రెండవ రోజు 'స్వచ్ఛత' కార్యక్రమం నిర్వహించి, స్వచ్ఛ భారత్ లక్ష్యంతో గ్రామ పరిసరాలను శుభ్రపరిచారు. మూడవ రోజు ఆరోగ్య సంబంధిత సమస్యలపై గ్రామస్తుల అభిప్రాయాలను సేకరించే విధంగా అధునాతన సర్వే నిర్వహించారు.

నాలుగవ రోజు ప్రభుత్వ పాఠశాలలో ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే హానులపై మరియు మహిళా సాధికారతపై అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ఐదవ రోజు వేరుసెనగ పొలానికి వెళ్లి రైతులకు సహాయం చేయడంతో పాటు పంట కోత



ప్రక్రియను తెలుసుకున్నారు. ఆ రోజునే నిర్వహించబోయే మెగా వైద్య శిబిరం గురించి గ్రామస్తులకు సమాచారం అందించారు. ఆరవ రోజు మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించగా ఎల్.వి. ప్రసాద్ ఐ హాస్పిటల్ వైద్యులు నేత్ర పరీక్షలు నిర్వహించారు. కిషన్ డెంటల్ క్లినిక్ నిపుణులు దంత వైద్య సేవలు అందించారు. సత్య హాస్పిటల్స్ కు చెందిన ఆర్థోపెడిక్ నిపుణులు ఎముకల సంబంధిత పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. నేత్ర సమస్యలతో బాధపడుతున్న వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు మరియు కళ్లద్దాలు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ వైద్య శిబిరానికి గ్రామస్తులు విశేష స్పందన చూపించారు. ఏడవ రోజు మంగినపూడి సముద్ర తీరంలో బీచ్ క్లీనింగ్ కార్యక్రమం నిర్వహించి చెత్తను తొలగిస్తూ శుభ్రతపై సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంతో శిబిరం ముగింపు దశకు చేరుకుంటుందని నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం, కళాశాల ప్రిన్సిపాల్ డా. టి. రవి కుమార్ గారు, వైస్ ప్రిన్సిపాల్ డా. బి. నాగ జ్యోతి గారు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, ఎన్ఎస్ఎస్ విభాగాధిపతి డా. అబ్దుల్ నబి మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు అభినందనలు తెలిపారు.

# నియోజకవర్గ అధికారులకు అభినందనలు -ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

**అవనిగడ్డ ఫిబ్రవరి 14 లక్ష్యం న్యూస్**

అవనిగడ్డ నియోజకవర్గాన్ని పనితీరులో రాష్ట్రంలో 11వ స్థానంలో, జిల్లాలో ప్రధమ స్థానంలో నిలిపిన అధికారులందరికి అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో హృదయపూర్వక అభినందనలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ర్యాంకుల్లో అవనిగడ్డ నియోజకవర్గం ఏ-గ్రేడ్ విభాగంలో జిల్లా స్థాయిలో మొదటి ర్యాంక్, రాష్ట్ర స్థాయిలో పదకొండవ ర్యాంక్ సాధించిన నేపథ్యంలో తామందరిపై బాధ్యత మరింత పెరిగిందన్నారు. బాధ్యత గుర్తెరిగి పనిచేసి భవిష్యత్తులో ఇంకా మంచి ఫలితాలు వచ్చేలా కృషి చేద్దామని నియోజకవర్గ అధికార యంత్రాంగానికి ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ పిలుపునిచ్చారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి అంశంలో పనితీరు ఏ విధంగా ఉందో గమనిస్తున్నారన్న విషయాన్ని ఈ నివేదిక స్పష్టం చేసిందన్నారు. పారదర్శకమైన పాలనకు వారు ఎంతగా పరితపిస్తున్నారో అర్థం చేసుకుని ప్రతి అంశంలో ముందుండేలా ప్రయత్నిద్దామని పిలుపునిచ్చారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ నియోజకవర్గ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అధికార యంత్రాంగానికి సమర్ధవంతమైన నాయకత్వం అందిస్తున్న జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీకి, శాంతి భద్రతల పరిరక్షణలో పూర్తి సహకారం అందిస్తున్న జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ వీ.విద్యాసాగర్ నాయుడుకు, జిల్లా అధికార యంత్రాంగానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి అధికారి పెనుమూడి సాయిబాబు, వివిధ శాఖల అధికారులకు అభినందనలు తెలిపారు.



# నాగార్జునసాగర్ కుడి కాలువలో జారి పడిన నాట్కో ఉద్యోగి మృతి

## స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ సహాయంతో పోస్టుమార్టం, స్వగ్రామానికి తరలింపు



మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలిస్తున్న సేవాసమితి సభ్యులు

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :**

నాగార్జునసాగర్ కుడి కాలువలో జారి పడిన నాట్కో కంపెనీ ఉద్యోగి మృతి చెందిన విషాద ఘటన శనివారం వెలుగుచూసింది. విజయవాడకు చెందిన బురగాయల మారుతి శ్రీనివాస్ (32) కొంతకాలంగా తెలంగాణా రాష్ట్రం, నాగార్జునసాగర్ హిల్ కాలనీలోని నాట్కో ఫార్మా సంస్థలో ఉద్యోగం చేస్తూ కాలనీలో నివసిస్తున్నాడు. నాలుగు రోజుల క్రితం స్నేహితులతో కలిసి పర్యాటక నిమిత్తం మాచర్ల మండలం పసువేముల గ్రామం సమీపానికి వచ్చిన మారుతి శ్రీనివాస్ బహిర్భూమికి వెళ్లి సాగర్ కుడి కాలువ వద్ద జారి నీటిలో పడిపోయాడు. ఈ విషయం గమనించని స్నేహితులు కొద్ది సమయం గడిచిన తరువాత శ్రీనివాస్ కనపడకపోయే సరికి, స్నేహితులకు సమాచారం అందించి, మూడు రోజులుగా వెతికారు. శనివారం బుగ్గ వాగుసమీపంలో మృతదేహం కనిపించడంతో కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. అయితే బంధువులు సమీపంలో లేకపోవడంతో రామకృష్ణాసేవా సమితి ఫౌండర్, చైర్మన్ మెట్టు గోవింద రెడ్డి సహకారంతో మృతదేహాన్ని మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. శ్రీనివాస్ అవివాహితుడు కాగా, తల్లిదండ్రులు లేక పోవటంతో మృతదేహాన్ని పెదనాన్నకు అప్పగించారు. ఈ సందర్భంగా సహాయ సహకారాలు అందించిన స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ సభ్యులకు మృతుడి బంధువులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఘటనపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఆర్టీసి డ్రైవర్లుకు టోపీలు, విజిల్స్ పంపిణీ



టోపీలు, విజిల్స్ అందిస్తున్న సభ్యులు

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :**

మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆఫ్ పల్నాడు మాచర్ల ఆధ్వర్యంలో ఆర్టీసీ డ్రైవర్లు, వాలంటీర్లకు టోపీలు, విజిల్స్, బ్లాడ్జీలు పంపిణీ చేశారు. శనివారం మాచర్ల ఆర్టీసీ డిపోలో జరిగిన కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ బత్తుల వీరస్వామికి క్లబ్ సభ్యులు సేవా సామగ్రిని అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న లైన్స్ క్లబ్ పాస్ట్ రీజియన్ చైర్మన్ చుండూరు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం మహా శివరాత్రి సందర్భంగా క్లబ్ అధ్యక్షులు కె.పి. చంద్రశేఖర్ రెడ్డి సహకారంతో డ్రైవర్లు, వాలంటీర్లకు అవసరమైన సామగ్రిని అందజేస్తున్నట్లు తెలిపారు. ఆర్టీసీ డిపో మేనేజర్ వీరస్వామి మాట్లాడుతూ సమాజ సేవలో ముందుండే లైన్స్ క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ సభ్యులు కుర్రి సాయి మార్కొండ రెడ్డి, బత్తుల ఏడుకొండలు, ఓరుగంటి చెన్నకేశవరావు, మేడం నాగేశ్వరావు, అల్లం కోటిరెడ్డి, వెంకటేశ్వర్లు రెడ్డి, జబీబుల్లా, రాజు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి లోకేష్ ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు



**ఎన్టీఆర్ జిల్లా, మైలవరం, ఫిబ్రవరి :14( లక్ష్యం ప్రతినిధి )**

తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆత్మీయ సమావేశంలో మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. ఎన్టీఆర్ జిల్లా పరిధిలోని కూటమి ప్రజాప్రతినిధుల కోసం ఉండవల్లిలోని తన నివాసంలో మంత్రి లోకేష్ శనివారం నిర్వహించిన ఆత్మీయ విందులో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు గారితో పాటు ఆయన సతీమణి శ్రీమతి శిరీష కుమారుడు ధీమంత్ సాయి , కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ సమీక్షలు, పనితీరు అంచనాలే కాకుండా పార్టీకి దిశానిర్దేశం చేసే వ్యూహ రచనలకు, పార్టీ కోసం కట్టుబాటుతో ముందుకు సాగే వారికి ఈ సమావేశాలు ప్రోత్సాహంగా నిలుస్తున్నాయన్నారు. క్రమశిక్షణ, ఆత్మీయతతో ఐక్యత ధోరణితో తెలుగుదేశం అధిష్టానం నూతన ఒరవడికి శ్రీకారం చుట్టిందన్నారు.రాష్ట్ర రాజకీయ చరిత్రలో ఇది ఒక నూతన అధ్యాయమన్నారు. ప్రజల కోసం నిరంతరం శ్రమించే నాయకులు, వారి కుటుంబ సభ్యుల యోగక్షేమాల గురించి తెలుసుకునేందుకు ఇటువంటికార్యక్రమాలు నిర్వహించడం హర్షణీయం. ఇంతటి ఆత్మీయత పంచే నాయకులు, పార్టీతో పయనం అదృష్టంగా భావిస్తున్నానని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు పేర్కొన్నారు.

ప్రజా చైతన్యమే...
లక్ష్యం
తెలుగు దినపత్రిక
ఆదివారం 15-2-2026

# భారతీయ జనతా పార్టీ కృష్ణాజిల్లా కార్యదర్శిగా వేములపల్లి శ్రీహరి.



**అవనిగడ్డ ఫిబ్రవరి 14 లక్ష్యం న్యూస్**

భారతీయ జనతా పార్టీ కృష్ణాజిల్లా కార్యదర్శిగా అవనిగడ్డ నియోజకవర్గానికి చెందిన వేములపల్లి శ్రీహరి నియమితులయ్యారు. బిజెపి జిల్లా అధ్యక్షులు తాతినేని శ్రీరామ్ 13వ తేదీ శుక్రవారం జిల్లా కమిటీని ప్రకటించారు. ముగ్గురిని జిల్లా ప్రధాన కార్యదర్శులుగా, 8 మందిని జిల్లా ఉపాధ్యక్షులుగా, జిల్లా కార్యదర్శులుగా 8 మందిని తాతినేని శ్రీరామ్ ప్రకటించారు. అవనిగడ్డ నియోజకవర్గానికి చెందిన ఇద్దరిని జిల్లా కమిటీలలో నియమించారు. మోపిదేవి మండలంలోని అయోధ్య గ్రామానికి చెందిన వేములపల్లి శ్రీహరిని జిల్లా కార్యదర్శిగా అలాగే అవనిగడ్డ కు చెందిన భోగాది చంద్రశేఖర్ జిల్లా ఉపాధ్యక్షులుగా నియమితులయ్యారు.జిల్లా కార్యదర్శిగా నియమితులైన వేములపల్లి శ్రీహరికి ఈ సందర్భంగా పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు. మోపిదేవి మండల బిజెపి అధ్యక్షులు సనకా ప్రశాంత్ తో పాటు పలువురు బిజెపి నేతలు, కార్యకర్తలు శ్రీహరికి శుభాభినందనలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని ఈ సందర్భంగా వేములపల్లి శ్రీహరి తెలిపారు.

# నేషనల్ స్పెల్ బీ పోటీలకు ఎంపికైన ప్రభుత్వ పాఠశాల విద్యార్ధులను సత్కరించిన టీడీపీ నేతలు



**నాగాయలంక ఫిబ్రవరి 14 లక్ష్యం న్యూస్**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన స్టేట్ లెవల్ ఇంగ్లీష్ స్పెల్ బీ పోటీలలో నాగాయలంక మండలం వక్కపట్లవారిపాలెం గ్రామ ఎం.పి.పి. స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానాలను కైవసం చేసుకున్నారు. 3వ తరగతి విభాగంలో రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానం సాధించిన డి. జోత్స్నశ్రీ ,4వ తరగతి విభాగంలో రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానం సాధించిన జి. జితిన్ లు రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చాటిన వీరిద్దరూ ఏప్రిల్ నెలలో ముంబైలో జరగనున్న "నేషనల్ స్పెల్ బీ" పోటీల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరపున పాల్గొననున్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయికి ఎంపికవ్వడం పట్ల టీడీపీ నేతలు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులను తీర్చిదిద్దిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. శ్యామ్ దివాకర్ ,ఉపాధ్యాయులు కె. మమతా కన్నా, ఎం. విజయలక్ష్మి లను టీడీపీ నేతలు అభినందించి విద్యార్థులను దుశ్శాలువతో సత్కరించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మరియు అవనిగడ్డ నియోజకవర్గ పార్టీ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు,దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు,నాగాయలంక మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మెండు లక్ష్మణరావు,గ్రామ సర్పంచ్ అంబటి శ్యామ్ కుమార్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉప్పల ప్రసాద్,మండల తెలుగు యువత అధ్యక్షుడు మేడికొండ విజయ్,గ్రామ పార్టీ అధ్యక్షుడు తానంకి చంటి,మర్రిపాలెం గ్రామ పార్టీ అధ్యక్షుడు సనక సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ - అవనిగడ్డ కరకట్ట మీదుగా ప్రయాణించే వాహన చోదకులకు పోలీసు వారి హెచ్చరిక

**పమిడిముక్కల ఫిబ్రవరి 14 లక్ష్యం న్యూస్**




- శివరాత్రి మహా పర్వదినాన్ని పురస్కరించుకుని ది15-2-2026న ట్రాఫిక్ మళ్లించినట్లు పమిడిముక్కల సీఐ చిట్టిబాబు తెలిపారు
- అవనిగడ్డ నుంచి విజయవాడ వైపు వెళ్ళు బస్సులు, లారీలు లంకపల్లి మీదుగా చోరగుడి, కృష్ణాపురం, మంటాడ, వుయ్యూరు, తోట్లవల్లూరు మీదుగా విజయవాడ
- విజయవాడ - అవనిగడ్డ వైపు వెళ్లే వాహనాలు తోట్లవల్లూరు, వుయ్యూరు, మంటాడ, కృష్ణాపురం, చోరగుడి, లంకపల్లి మీదుగా అవనిగడ్డ
- అవనిగడ్డ వైపు నుంచి ఆలయమునకు వచ్చు భక్తుల కార్లు, ఐనపూరు, కూడేరు మీదుగా ఐలూరు
- అవనిగడ్డ వైపు నుంచి ఆలయమునకు వచ్చు భక్తుల ద్వి చక్ర వాహణములకు ఐలూరు వాటర్ టాంక్ వద్ద పార్కింగ్
- విజయవాడ నుంచి ఆలయమునకు వచ్చు భక్తుల కార్లు దేవరపల్లి మీదుగా ఐలూరు చేరుకుని దేవరపల్లి-ఐలూరు రోడ్డు లో పార్కింగ్

# అవార్డును అందుకున్న రావెళ్ల ఫౌండేషన్ చైర్మన్ రావెళ్ల ఉదయ్ కుమార్




**చల్లపల్లి ఫిబ్రవరి 14 లక్ష్యం న్యూస్**

రావెళ్ల ఫౌండేషన్ చైర్మన్ రావెళ్ళ కృష్ణ సేవా సొసైటీ నిర్వాహకులు రావేల ఉదయ్ కుమార్ గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ అమెరికా వారు ప్రకటించిన అవార్డును అందుకున్నారు ఈ అవార్డును డాక్టర్స్ ఇన్ సోషల్ సర్వీస్ చెన్నై లో ప్రధానోత్సవం చేసినారు రావిళ్ళ ఫౌండేషన్ చైర్మన్ రావెళ్ళ కృష్ణ సేవా సొసైటీ నిర్వాహకులు రావెళ్ళ ఉదయ్ గత కొన్ని సంవత్సరాల నుండి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు పౌండేషన్ ఆధ్వర్యంలో పేదరికం ఎదుర్కొంటున్న విద్యార్థులకు ఉన్నత చదువుల నిమిత్తం తన వంతు సాయం అందించడం అగ్ని ప్రమాదంలో దగ్ధమైన గృహాల కుటుంబాలకు నూతన వస్త్రాలు వంట సామాగ్రి తో పాటు ఆర్థిక సాయం అందించడం లాంటి కార్యక్రమాలను చేపట్టారు అంతేకాకుండా కృష్ణ వరదలు వచ్చిన సమయంలో కృష్ణ నది పరివాహ ప్రాంతాలలో గల లంక గ్రామాలు పల్లప్రాంతాలు జలమయం అవ్వడంతో పాటు ఆయా కుటుంబాలు కట్టుబట్టలతో మిగిలారు అలానే వరద ముంపుకు నివాస గృహాలు గురికావడంతో తీవ్రంగా నష్టపోయారు ఈ నేపథ్యంలో రావిళ్ళ ఫౌండేషన్ చైర్మన్ ఉదయ్ కుమార్ ఆపదలో ఉన్న పేదలకు అండగా నిలవడంతోపాటు తన వంతు సాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు అంతేకాకుండా అనేక సందర్భాలలో తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు వైద్యం ఖర్చుల నిమిత్తం సాయం అందించడం వివిధ రూపాలలో పేదలకు అండగా నిలిచి అందరి అభిమానాలను పొందుతున్నారు ఈ నేపథ్యంలో రావెళ్ల ఉదయ్ కుమార్ సేవ అవార్డు అందుకోవటం పట్ల పలువురు శుభాకాంక్షలు తెలిపారు

# రాబోవు మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని యనమలకుదురు శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం వద్ద ఏర్పాటును స్వయంగా పరిశీలించిన - జిల్లా ఎస్పీ V. విద్య సాగర్ నాయుడు, ఐపీఎస్

## శైవ క్షేత్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ











**మచిలీపట్నం ఫిబ్రవరి 14 లక్ష్యం న్యూస్**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా ఎస్పీ శ్రీ విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ యనమలకుదురులో వేంచేసి ఉన్న శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని దేవాలయ ఈవో మరియు ఆలయ కమిటీ సభ్యులు పోలీసు అధికారులతో కలిసి స్వయంగా పరిశీలించి అక్కడి భద్రతా ఏర్పాట్లు, బందోబస్తు గురించి పోలీసు అధికారులకు తగు సూచనలు చేసి అన్ని శాఖలను సమన్వయ పరచుకుంటూ ఎలాంటి అసౌకర్యానికి తావు లేకుండా, అసాంఘిక శక్తుల ఆగడాలకు చోటు ఇవ్వకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు.

**ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ .**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా శైవ క్షేత్రాలు, దేవాలయాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా పోలీస్ అధికారులు, సిబ్బందితో పటిష్ట బందోబస్తును నిర్వహించడం జరుగుతుందని, కావాలని అల్లలు సృష్టించాలని చూస్తే వారిపై చర్యలకు ఉపక్రమించడం జరుగుతుందని తెలిపారు. అలాగే రాత్రి సమయంలో ప్రభల ఊరేగింపుకు అత్యంత ప్రాధాన్యత చోటు చేసుకున్న నేపథ్యంలో వాటిని వీక్షించేందుకు ఎక్కువమంది భక్తులు హాజరవుతారు కావున వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా అదనపు సిబ్బందిని బందోబస్తుకు కేటాయిస్తున్నట్లు తెలిపారు.

ప్రత్యేకంగా నడవలేని స్థితిలో ఉన్న వృద్ధులకు, అనారోగ్య కారణాలతో ఇబ్బంది పడుతున్న వారి సౌకర్యార్థం ఆలయ ఈవో మరియు ధర్మకర్తలతో మాట్లాడి వారు విశ్రాంతి తీసుకునేందుకు, కూర్చునేందుకు వీలుగా ఒక స్థలాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

మహిళలు, యువతులు చిన్నారుల కోసం ప్రత్యేకంగా మహిళా సిబ్బందిని బందోబస్తుకు వినియోగిస్తున్నట్లు తెలిపారు.

అధిక సంఖ్యలో భక్తులు మహాశివరాత్రి ఉత్సవాలకు వస్తారు కావున దర్శనానికి వచ్చే భక్తులకు ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ధర్మకర్తలతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ క్యూలైన్ ద్వారా వారిని క్రమ పద్ధతిలో పంపించాలని తెలిపారు.

ఈసారి మహాశివరాత్రి ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా చూసేందుకు ప్రత్యేక ఫేస్ రికగ్నైజేషన్ సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు వాటి ద్వారా భక్తులు ఎంతమంది ప్రవేశ, నిష్క్రమణ మార్గాలలో ఉన్నది దేవాలయంలో ఎంతమంది దర్శనం కోసం వేచి ఉన్నది ఎప్పటికప్పుడు పరిశీలించవచ్చని, అంతేకాక ముందస్తు భద్రత చర్యలు చేపట్టడానికి కూడా సులభతరం అవుతుందని తెలిపారు.


ఇప్పటివరకు ఎంత మంది భక్తులు దర్శనానికి విచ్చేసినది పెరుగుతారా తగ్గుతారా అనేది అంచనా వేసుకొని ముందస్తుగా సిబ్బందిని నియమించుకోవడానికి అవకాశం ఉంటుందని, అంతేకాక డ్రోన్ కెమెరాలతో నిరంతర పర్యవేక్షణ చేయడం జరుగుతుందని ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రత్యేకంగా సిబ్బందిని నియమిస్తున్నట్లు తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు వస్తారు కావున వారి యొక్క ద్విచక్ర వాహనాలు ఫోర్ వీలర్ వాహనాలు క్రమ పద్ధతిలో పార్కింగ్ చేయడానికి చర్యలు చేపట్టినట్లు అలాగే ట్రాఫిక్కు ఎలాంటి అంతరాయం కలగకుండా క్రమబద్ధీకరించేందుకు ఎక్కడికి అక్కడ బార్గేట్స్ ఏర్పాటు చేసి దిక్సూచిక బోర్డులను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు వివిధ మార్గాల ద్వారా ఆలయ ప్రవేశానికి ప్రజలు, భక్తులు వస్తారు కావున ప్రతి పాయింట్ వద్ద విదులు నిర్వర్తించే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, వారితో మర్యాదపూర్వకంగా మెలుగుతూ సమాచారం అందజేయాలని తెలిపారు.

మహాశివరాత్రి పండుగను శాంతియుత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించేందుకు కృష్ణాజిల్లా పోలీస్ శాఖ తరపున పటిష్ట చర్యలు తీసుకున్నట్లు, ప్రజలు పోలీసు వారికి సహకరించాలని తెలిపారు.

# విజయ క్రాంతి జూనియర్ కాలేజీలో సరస్వతి హోమం, ప్రత్యేక పూజలు.











**చల్లపల్లి, ఫిబ్రవరి - 14 : లక్ష్యం న్యూస్**

చల్లపల్లి విజయ క్రాంతి జూనియర్ కాలేజీలో శనివారం ఉదయం సరస్వతి హోమం నిర్వహించారు. కాలేజీలో చదువుకుంటున్న విద్యార్థులు రాబోయే పబ్లిక్ పరీక్షలలో అందరూ ఉత్తీర్ణత సాధించాలని ఆరోగ్యవంతంగా, సంతోషంగా ఉండాలని కోరుకుంటూ కళాశాల ప్రిన్సిపాల్ దుట్టా శివరామప్రసాద్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు,లెక్చరర్స్ తో పాటు అవనిగడ్డ ఎస్ వి ఎల్ క్రాంతి జూనియర్ కళాశాల అధినేత దుట్టా ఉమామహేశ్వరరావు చల్లపల్లి విజయ క్రాంతి జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ దుట్టా శివరామ ప్రసాద్ ల దంపతులు హోమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే కాలేజీలో చదువుకునే విద్యార్థులు సరస్వతి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చల్లపల్లి ఎంపీపీ కోట విజయ రాధిక, ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, చల్లపల్లి పంచాయతీ ఉపసర్పంచ్ మమ్మనేని రాజకుమార్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.చల్లపల్లి క్రాంతి జూనియర్ కాలేజీలో ప్రతి సంవత్సరం విద్యార్థులు పబ్లిక్ పరీక్షలకు వెళ్లబోయే ముందు కాలేజీలో సరస్వతీ హోమంతో పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి విద్యార్థులందరూ రాయబోయే పరీక్షలలో ఉత్తీర్ణత సాధించాలని అందరూ సంతోషంగా, ఆరోగ్యవంతంగా ఉండాలని పూజా కార్యక్రమాలు నిర్వహించటం గమనార్హం.

# సామాజిక న్యాయం - సంజీవయ్య ధ్యేయం







**బాపట్ల బ్యూరో ఫిబ్రవరి 14 లక్ష్యం న్యూస్:**

సామాజిక న్యాయం, సమానత్వం మరియు పేద ప్రజల సంక్షేమం కోసం జీవితాంతం కృషి చేసిన మహనీయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కీర్తిశేషులు దామోదరం సంజీవయ్యని ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, కీర్తిశేషులు దామోదరం సంజీవయ్య 105వ జయంతి సందర్భంగా శనివారం ఉదయం జిల్లా కలెక్టరేట్ లోని పి జి ఆర్ ఎస్ హాల్ నందు మాజీ ముఖ్యమంత్రి, కీర్తిశేషులు దామోదరం సంజీవయ్య చిత్ర పటానికి జిల్లా కలెక్టర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సామాజిక న్యాయం, సమానత్వం మరియు పేద ప్రజల సంక్షేమం కోసం జీవితాంతం కృషి చేసిన మహనీయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కీర్తిశేషులు దామోదరం సంజీవయ్యని ఆదర్శంగా తీసుకోవాలని మనందరం పని చేయాలన్నారు.

1921 ఫిబ్రవరి 14న కర్నూలు జిల్లాలో జన్మించిన సంజీవయ్య సాధారణ కుటుంబంలో పుట్టి, స్వీయ ప్రతిభతో ఉన్నత స్థాయికి ఎదిగారు. కష్టపడి చదువుకొని న్యాయవాదిగా స్థిరపడి, అనంతరం ప్రజాసేవలో ప్రవేశించారు. ఆయన 1960 నుండి 1962 వరకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. ఆ సమయంలో రాష్ట్ర అభివృద్ధి, సామాజిక సమానత్వం, వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నారు. దామోదరం సంజీవయ్య భారతదేశంలో తొలి దళిత ముఖ్యమంత్రిగా చరిత్ర సృష్టించారు. ఆయన పదవీకాలంలో విద్య, వ్యవసాయం, ఉద్యోగ అవకాశాల విస్తరణకు ప్రాధాన్యత ఇచ్చారు. పేదల సంక్షేమం, సామాజిక సమగ్రత కోసం ఆయన తీసుకున్న చర్యలు ప్రజల మన్ననలు పొందారని తెలిపారు.

అనంతరం కలెక్టర్ జిల్లా అంశాలను ప్రస్తావిస్తూ

**బాలల చదువు ..**

ఆడ,మగని తేడాలేకుండా ఓపికతో తల్లిదండ్రులు పిల్లలను చదివించాలన్నారు. చదువుతూనే వారి జీవన ప్రమాణాలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని తెలిపారు.

**యానాదుల పై సర్వే**

జిల్లా లోని 20 మండలాలలో ఉన్న యానాది కుటుంబాలను పూర్తి గా సర్వే చేయాలన్నారు. యానాది కుటుంబాలు ఎన్ని ఉన్నాయని, అందులో ఎంత మందికి ఆధార్,రేషన్ కార్డులు,ఇంటి స్థలాలు ఉన్నాయా లేవాని పూర్తి సర్వే



చేయాలని జిల్లా గిరిజన సంక్షేమ మరియు సాధికారత అధికారిని ఆదేశించారు. ముఖ్యంగా ఆధార్ కార్డు ఉంటేనే ప్రభుత్వ పేదలకు అందజేసే సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి డి ఆర్ ఓ మరియు ఉప కలెక్టర్ లవన్న,సాంఘిక సంక్షేమ మరియు సాధికారత అధికారి డ్వామా పి డి,విజయలక్ష్మి,విద్యుత్ శాఖ,ఎస్ ఈ.ఆంజనేయులు, డి ఎస్ డి ఓ.శ్రీనివాసులు, కలెక్టరేట్ ఏ ఓ.మల్లిఖార్జునరావు,వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎస్ సి,ఎస్టీ సంఘాల నాయకులు దేవర కొండ రాము, డాక్టర్ చారువా తదితరులు పాల్గొన్నారు.

ప్రజా చైతన్యమే...
లక్ష్యం
తెలుగు దినపత్రిక
ఆదివారం 15-2-2026

# కోర్టుల నిర్మాణానికి 2.8 ఎకరాలు

**బాపట్ల బ్యూరో ఫిబ్రవరి 14 లక్ష్యం న్యూస్:**
బాపట్లలో జిల్లా కోర్టుల సముదాయం నిర్మాణానికి గాను 2.8 ఎకరాల స్థలం కేటాయించి సిద్ధంగా ఉన్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ సూచనల మేరకు ఈ స్థల కేటాయింపు జరిగినట్లు వివరించారు. శుక్రవారం వీక్షణా సమావేశం ద్వారా సిఎస్ చేసిన సూచనలను వెల్లడించారు. ప్రభుత్వ సేవలపై ప్రజా సానుకూల స్పందన, మహాశివరాత్రి ఉత్సవాలు, పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ, కోర్టు భవనాల స్థలాలపై అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో ఏపీ సచివాలయం నుంచి సిఎస్ శుక్రవారం వీక్షణ సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ సేవలపై ప్రజలు సంతృప్తి స్థాయి పెరగాలని సిఎస్ కోరారన్నారు. ఆ దిశగా లోపాలను సవరించుకుంటూ అధికారులు పనిచేయాలన్నారనీ, ఇంటర్మీడియట్, పదో తరగతి పబ్లిక్ పరీక్షల సన్నద్ధతపై దృష్టి సారించి పకడ్బందీగా పరీక్షల



నిర్వహణకు చర్యలు తీసుకోవాలని సి ఎస్ చెప్పినట్లుగా వివరించారు. బాపట్లలో జిల్లా కోర్టు ఏర్పాటుకు 2.8 ఎకరాల భూమిని గుర్తించి, కేటాయింపునకు సిద్ధంగా ఉంచామని జిల్లా కలెక్టర్ సిఎస్ విజయానంద్ దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలిపారు. బాపట్ల పట్టణంలోని భూమిని సిద్ధం చేశామని, ఈ




విషయంపై జడ్జి తోనూ మాట్లాడామన్నారు. ప్రభుత్వ భూమికి ఎలాంటి సమస్య లేదని సిఎస్ కు వివరించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా నుంచి ఇన్చార్జి డిఆర్ఓ లవన్న, ఇంటర్మీడియట్ బోర్డు జిల్లా అధికారి జుబేర్, అనుబంధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# దామోదరం సంజీవయ్య జీవితం స్ఫూర్తిదాయకం డిఆర్ఓ







**కృష్ణా మచిలీపట్నం ఫిబ్రవరి 14 (లక్ష్యం న్యూస్)**
ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ శ్రీ దామోదరం సంజీవయ్య గారి 105వ జయంతి సందర్భంగా జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్ లో పిజిఆర్ఎస్ మీటింగ్ హాల్ లో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా రెవిన్యూ అధికారి కే చంద్రశేఖర రావు సంజీవయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సంఘాల నాయకులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు

# మహాశివరాత్రికి ముస్తాబైన శివ క్షేత్రాలు

**- పెద్ద ఎత్తున తరలిరానున్న భక్తులు**
**- భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు ముమ్మరం**
**- ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా పోలీస్ బందోబస్తు**

**చల్లపల్లి ఫిబ్రవరి 14 లక్ష్యం న్యూస్**
మహాశివరాత్రికి శివ క్షేత్రాలు ముస్తాబయ్యాయి శివరాత్రి అని పురస్కరించుకొని శివ క్షేత్రాలు రంగురంగులతో తీర్చిదిద్దబడడంతోపాటు విద్యుత్ కాంతులతో అలంకరించారు దక్షిణ కాశీగా పేరొందిన పెదకళ్ళేపల్లి శ్రీ దుర్గా నాగేశ్వర స్వామి దేవస్థానం మహాశివరాత్రికి ముస్తాబయింది ఆలయ అధికారులు ఆలయాన్ని రంగురంగులతో తీర్చిదిద్దడంతోపాటు విద్యుత్తు కాంతులతో అలంకరించారు మహాశివరాత్రికి వివిధ జిల్లాలతో పాటు భక్తులు పెద్ద ఎత్తున తరలి రానుండడంతో ఆలయ అధికారులు భక్తులు క్యూలో నిలిచి స్వామివారిని దర్శించుకునే విధంగా క్యూలైన్లను ఏర్పాటు చేశారు అంతేకాకుండా మహాశివరాత్రికి వచ్చిన భక్తులు కృష్ణా నదిలో స్నానాలను ఆచరించేందుకు స్నానాల గాట్ల వద్ద అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు సుమారు దక్షిణ కాశీ పెదకళ్ళేపల్లిలో జరిగే మహాశివరాత్రికి 50 వేలకు పైనే భక్తులు వచ్చే అవకాశం ఉండటంతో వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లను సిద్ధం చేశారు పెద్ద ఎత్తున భక్తులు రావడం వలన అక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భారీ పోలీసు బందోబస్తు కూడా ఏర్పాటు చేయడంతో పాటు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పెదకళ్ళేపల్లి వెళ్లేందుకు ఆర్టీసీ బస్సు సదుపాయాన్ని కూడా కల్పించారు అంతేకాకుండా శివరాత్రి మహోత్సవానికి తరలివచ్చే భక్తులకు వేసవి ఎండల









నేపథ్యంలో ఎక్కడ ఎక్కడ ఆలయ అధికారులతో పాటు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు వివిధ పార్టీల నేతలు త్రాగునీరు మజ్జిగ పంపిణీ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు అలాగే చల్లపల్లి మండలం యార్లగడ్డ లో గల శ్రీ గంగా పార్వతి నాగమల్లి కోటేశ్వర స్వామి దేవస్థానం మహాశివరాత్రికి ముస్తాబయింది మహాశివరాత్రికి పెద్ద ఎత్తున భక్తులు తరలిరానుండడంతో అక్కడ భక్తులు నాగ పుట్టలో పాలు పోసి స్వామివారిని దర్శించుకునే విధముగా క్యూలైన్లను ఏర్పాటు చేశారు ఇక్కడ నాగమల్లి కోటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు భక్తులు పాడి గేదెలతో తరలివచ్చి మొక్కుబడులు తీర్చుకుంటారు వివిధ ప్రాంతాల నుండి భక్తులు ఎడ్లబండ్లపై తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని పూజా కార్యక్రమం నిర్వహించడంతోపాటు నాగపుట్టలో పాలు పోసి మొక్కుబడులు తీర్చుకుంటారు భక్తులు పెద్ద సంఖ్యలో తరలి రానుండడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలను చోటుచేసుకున్న పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు అలాగే సుదూర ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు ఇది ఎలా ఉండగా అన్ని శివాల శివ క్షేత్రాలు మహాశివరాత్రి పురస్కరించుకొని రంగురంగులుగా తీర్చిదిద్దడంతోపాటు విద్యుత్ దీపాలతో అలంకరించి మహాశివరాత్రికి ముస్తాబయ్యాయి

# పంచముఖ ఆంజనేయ స్వామి మహిమాన్వితమైన ఆలయం


## నేడు ఆదివారం సాయంత్రం స్వామివారికి శయనోత్సవం





**తెనాలి ఫిబ్రవరి 14 (లక్ష్యం న్యూస్, డెల్టా బ్యూరో )**
ఆంధ్రా ప్యారీస్ తెనాలి మహిమాన్వితమైన పవిత్ర దేవ దేవుళ్ళు కొలువై ఉన్న ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రాల ప్రాంతం.షుమారు 200 ఏళ్లనాడు ప్రసిద్ధి చెందిన శ్రీ సాయి సువర్చల పంచముఖ ఆంజనేయ స్వామి వారు స్వయం భూ క్షేత్రం గా వెలసి కొలువై ఉన్న పుణ్య క్షేత్రం ఇక్కడే ఉంది. ఒకఅడుగు ఎత్తుతో నీలం- తెలుపు రంగుల విగ్రహం , నృసింహస్వామి,వరహా,గరుడ,హయగ్రీవ మరియు హనుమాన్ రూపాలతో అత్యంత మహిమాన్వితమైనదిగా భక్తులు విశ్వాసంతో పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు.ఇక్కడ ఏటా జరిగే పవిత్రోత్సవాలు,రథ ఊరేగింపు లు హోమాలు చాలా ప్రత్యేకమైనవి.ఆలయంలో మూలవిరాట్ ( ప్రధాన విగ్రహం)మానవ నిర్మితం కాదని, స్వయం భూ,గా వెలిసిందని, భక్తులు విశ్వసిస్తూ చెప్పుకుంటారు.హనుమంతుని ఐదు ముఖాలు ఐదు దిక్కులకు రక్షణగా ఉన్నాయని భావిస్తారు.తూర్పు హనుమంతు, దక్షిణం నరసింహ,ఉత్తరం వరహ, పశ్చిమం గరుడ,మరియు పైకి హయగ్రీవ/రుద్ర) ఒక అడుగు ఎత్తు కలిగి ఉండి నీలం, తెలుపు రంగుల సమ్మేళనంతో మేళవించి ఉంటుంది.నేడు ఆదివారం సాయంత్రం ఆలయ ఎగ్జిక్యూటివ్ అధికారి హరి ప్రసాద్ నేతృత్వంలో లోక కళ్యాణార్థమై విశేషమైన పూజా కార్యక్రమాలు, శయనోత్సం నిర్వహిస్తారు.

# దక్షిణ కాశీలో నాగేశ్వర స్వామి బ్రహ్మోత్సవం



**పెదకెళ్ళపల్లి మోపిదేవి ఫిబ్రవరి 14 లక్ష్యం న్యూస్**
దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన పెదకళ్లేపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ దుర్గా పార్వతీ సమేత నాగేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా రెండవ రోజు రాజాధిరాజ వాహనంపై పురవీధులలో స్వామివారి గ్రామోత్సవం

# ప్రారంభమైన మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు

**మైలవరం, ఫిబ్రవరి: 14 (లక్ష్యం ప్రతినిధి )**
మండలంలోని అనంతవరం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ శ్రీ పార్వతి దేవి సమేత శ్రీ అనంతేశ్వర స్వామి వార్ల దేవాలయంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమైనట్లు అనంతేశ్వర స్వామి వారి సేవా కమిటీ వారు తెలిపారు. ఉదయం విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవచనం, దీక్షాధారణ, అఖండ దీపారాధన, పంచాగవ్యప్రాసన, మండపారాధన ,వాస్తు పూజ, అమ్మవారిని స్వామి వారిని పెండ్లి కుమార్తె పెళ్లి కుమారుని చేయడం, మంగళహారతి తీర్థ ప్రసాదం వినియోగం పలు రకాల పూజలు వేద పండితుల ఆధ్వర్యంలో నిర్వహించారు. సాయంత్రం అంకురార్పణ త్రిశూల పూజ అగ్ని ప్రతిష్టాపన పూజలు నిర్వహించారు. 15న అభిషేకాలు, మండప పూజ, తీర్థ ప్రసాదం, స్వామివారి కల్యాణ మహోత్సవాలు, 16న స్వామి వారి ఊరేగింపు నిర్వహిస్తున్నారు. భక్తులందరూ






బ్రహ్మోత్సవాల్లో పాల్గొని తీర్థ ప్రసాదం స్వీకరించి స్వామివారి అనుగ్రహం పొందాలని కోరారు.

# ఇండియన్ ఫ్లీట్ రివ్యూ నేపథ్యంలో వాహన తనిఖీలు

## కట్టుదిట్టం: పెందుర్తి సీఐ కె.వి. సతీష్ కుమార్

**పెందుర్తి, ఫిబ్రవరి 14 : (లక్ష్యం ప్రతినిధి)**
విశాఖపట్నం నగరంలో నిర్వహించనున్న ఇండియన్ ఫ్లీట్ రివ్యూ కార్యక్రమాన్ని దృష్టిలో ఉంచుకుని పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేసినట్లు పెందుర్తి సిఐ కె.వి. సతీష్ కుమార్ తెలిపారు. నగరంలోకి ఇతర రాష్ట్రాలు, ఏజెన్సీ ప్రాంతాల నుంచి ప్రవేశించే ప్రధాన మార్గాల్లో విస్తృతంగా వాహన తనిఖీలు చేపట్టినట్లు పేర్కొన్నారు.అరకు నుంచి విశాఖపట్నం వచ్చే మార్గంలో సరిపెల్లి




జంక్షన్ వద్ద, పాడేరు సబ్బవరం ప్రాంతాల నుంచి నగరానికి వచ్చే మార్గంలో పినగాడి జంక్షన్ వద్ద ప్రత్యేక చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నట్లు వెల్లడించారు. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల నుంచి గంజాయి వంటి మత్తు పదార్థాలు నగరంలోకి అక్రమంగా రాకుండా అడ్డుకోవడం, అలాగే చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు నగరంలోకి ప్రవేశించకుండా నిరోధించడమే ఈ తనిఖీల ప్రధాన లక్ష్యమని సిఐ తెలిపారు. ఈ తనిఖీలు పెందుర్తి సిఐ కె.వి. సతీష్ కుమార్ ఆధ్వర్యంలో స్టేషన్ సిబ్బంది సమన్వయంతో అప్రమత్తంగా కొనసాగుతున్నాయని పోలీసులు పేర్కొన్నారు. నగర భద్రత కోసం పోలీసులు తీసుకుంటున్న ముందస్తు చర్యలను స్థానికులు, ప్రయాణికులు అభినందిస్తూ పోలీసుల పనితీరును ప్రశంసిస్తున్నట్లు తెలిపారు. ప్రజల సహకారంతో నగరంలో శాంతి భద్రతలను కాపాడేందుకు పెందుర్తి పోలీసులు కట్టుబడి ఉన్నారని స్పష్టం చేశారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాలు కనిపిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని పోలీసులు ప్రజలను కోరారు.

# చిన వెంకన్న దేవాలయంలో నిబంధనల ప్రకారమే నెయ్యి వాడకం

## - చైర్మన్ ఎస్ వి సుధాకర్ రావు స్పష్టం

**మైలవరం, ఫిబ్రవరి 14:( లక్ష్యం ప్రతినిధి ):**
ద్వారకా తిరుమలలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో నిబంధనల ప్రకారమే నెయ్యి వాడకం చేసినట్లు ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి (చిన వెంకన్న)వారి దేవస్థానం వంశపారంపర్య ధర్మకర్త, పాలకమండలి చైర్మన్ ఎస్ వి సుధాకర్ రావు స్పష్టం చేశారు. శుక్రవారం నాడు ఆయన ఎన్టీఆర్ జిల్లా మైలవరంలోని తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. "చిన వెంకన్ననూ వదలని కల్తీ నెయ్యి" అనే శీర్షికన సోషల్ మీడియాలోనూ, కొన్ని దినపత్రికలలో వచ్చిన వార్తపై ఆయన తీవ్రంగా స్పందించారు. ద్వారకా తిరుమలలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానానికి సరఫరా చేసిన నెయ్యి కూడా కల్తీ నెయ్యి అని సిట్ ఇచ్చిన నివేదిక ప్రకారం ఈ అంశంపై ఆయన మీడియాకు వివరణ ఇచ్చారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారంగానే దేవస్థానంలో నెయ్యి వినియోగం జరిగిందన్నారు. గతంలో దేవస్థానంలో ప్రభుత్వ ఆమోదం పొందిన కో-ఆపరేటివ్ డైరీలలో (విజయ, సంగం) మాత్రమే నెయ్యి వినియోగం కొటేషన్ పద్ధతిన జరిగిందన్నారు. 24-1-2022 న ఎండోమెంట్ కమిషనర్ కార్యాలయపు మెమో ఆర్ సి నంబర్ డి2/14025 (34)/39/2022 ద్వారా టెండర్ పద్ధతిన డీలర్స్, రిటైల్ సప్లయర్స్, డైరీల ద్వారా తక్కువ టెండర్ దారునిచే నెయ్యి వినియోగం చేసుకొనమని ఉత్తర్వులు జారీ చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. దీని ప్రకారం లోయస్ట్ కొటేషన్ దారునికి అవకాశం ఇవ్వవలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ పద్ధతి అమలుపరచడం వలన లోయస్ట్ టెండర్ దారుడైన వినాయక ఏజెన్సీస్ (శ్రీ వైష్ణవి డైరీ)నుండి దేవాలయము నెయ్యి కొనుగోలు చేసే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఏ ఉద్దేశంతో ఈ పద్ధతిని అమలు పరిచమన్నారో వారికే తెలియాలన్నారు.



టెండర్ క్వాలిఫై అయిన వారు సప్లై చేసిన నెయ్యిని జాతీయ సంస్థ ఆయన ఎన్ ఏ బి టి సి ఎల్ (నేషనల్ అక్రిడిటేషన్ బోర్డ్ ఫర్ టెస్టింగ్ అండ్ కాలిబ్రేషన్ లేబరేటరీస్) వారిచే ఆమోదం పొందిన అక్యురేట్ ల్యాబ్ విజయవాడ వారిచే నెయ్యి క్వాలిటీ చెక్ సర్టిఫికేషన్ స్వచ్ఛమైనదని ఆమోదం చేసిన తర్వాతే వినియోగించామన్నారు. ఆ సమయంలో ఎవరి వద్ద నుండి ఏ రకమైన అభియోగము రాలేదన్నారు. తర్వాత ట్రస్ట్ బోర్డు ఆమోదంతో ఎండోమెంట్స్ కమీషనర్ వద్ద నుండి ఉత్తర్వులు పొంది అతిపెద్ద కోపరేటివ్ డైరీ అయిన సంగం డైరీ నుండి గతంలో వలె ఈ టెండర్ పద్ధతిన కొనుగోలు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో అతిపెద్ద దేవాలయాలలో ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం ఒకటని గుర్తు చేశారు. దేవస్థానం మేనేజ్మెంట్ విషయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన ఏపీ డాష్ బోర్డు నందు రాష్ట్రంలో ఉన్న ఏడు నోటిఫైడ్ దేవాలయాలలో ద్వారకాతిరుమల దేవస్థానం భక్తులకు సౌకర్యాల కల్పనలో ఒకసారి రెండో స్థానంలోనూ, ప్రస్తుతం ప్రథమ స్థానంలో గుర్తింపు పొందింది అన్నారు. భక్తులు మరియు దాతల సహకారంతో ఈ ధార్మిక సంస్థ నడుస్తుందన్నారు. రాష్ట్రంలో అన్నదానములో పరిమితి లేకుండా అన్న ప్రసాద వితరణ తిరుమల తిరుపతి దేవస్థానం తర్వాత ద్వారకాతిరుమల దేవస్థానం మొదటి స్థానంలో ఉందన్నారు. భక్తుడే భగవంతుడని సౌకర్యాల కల్పనలో భక్తుల మనోభావాలకు అనుగుణంగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో ఎటువంటి గోప్యత లేదన్నారు. భక్తుడైనా, దాత అయినా ఎప్పుడైనా, ఏ విషయంలోనైనా కార్యనిర్వహణాధికారి సమక్షంలో పరిశీలన చేసి తెలుసుకొనుటకు అవకాశం కల్పించామన్నారు. వాస్తవానికి గతంలో ఉన్న నిబంధనలను ఎందుకు మార్చాల్సి వచ్చిందో దాతలు, భక్తులు గమనించాలని ఆయన పేర్కొన్నారు. అదే నిబంధనలను దేవాలయాలు అనుసరించాల్సి వచ్చిందన్నారు. నెయ్యిపై సర్టిఫికేషన్ చేసిన వారు ఎలా సర్టిఫై చేశారని ఆయన ప్రశ్నించారు. నెయ్యి వినియోగంపై ఏ దేవస్థానం తప్పిధం లేదని ఆయన అభిప్రాయపడ్డారు. భక్తుల మనోభావాలు దెబ్బతీసే విధంగా కొన్ని వార్తా ప్రకటనల వలన దేవస్థానాల యొక్క కీర్తి ప్రతిష్టలు దెబ్బతినే అవకాశం ఉందన్నారు. దైవ సంబంధిత విషయాలలో ఏదైనా ప్రకటనలు చేసే ముందు పూర్తి విషయాలను పరిశీలించి దేవస్థానాలకు సంబంధించిన అధికారులు గానీ పాలకమండలి చైర్మన్ ను గానీ వివరణతో కూడిన ప్రకటన చేస్తే బాగుంటుందన్నారు. భగవంతుడు అతీతుడని, ప్రస్తుతం అన్ని దేవాలయాలు అభివృద్ధి పథంలో నడుస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారంగానే దేవస్థానాలలో నెయ్యి వినియోగం జరిగిందని ఎస్వీ సుధాకర్ రావు మరో మారు స్పష్టం చేశారు.

# ఇంద్రకీలాద్రిలో కనకదుర్గమ్మను కుటుంబ సమేతంగా

## దర్శించుకున్న ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు



**పెందుర్తి, ఫిబ్రవరి 14: (లక్ష్యం ప్రతినిధి)**
ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానంలో శుక్రవారం జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షుడు, పెందుర్తి నియోజకవర్గ శాసనసభ సభ్యుడు పంచకర్ల రమేష్ బాబు కుటుంబ సమేతంగా కనకదుర్గమ్మను దర్శించుకున్నారు. అమ్మవారి దర్శనానంతరం ఆలయ వేద పండితుల ఆశీర్వాదం స్వీకరించారు. అనంతరం దేవస్థానం అధికారులు అందజేసిన తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహా శివరాత్రి కి ముస్తాబైన వెల్వడం బాల కోటేశ్వర స్వామి దేవాలయం



**మైలవరం,ఫిబ్రవరి :14( లక్ష్యం ప్రతినిధి )**

భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా క్యూ లైన్ ల పనులను పర్యవేక్షిస్తున్న తోట తిరుపతిరావు

మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని మండలంలోని వెల్వడం గ్రామంలో ఉన్న బాల కోటేశ్వర స్వామి దేవాలయం నూతన శోభను సంతరించుకుంది. ఈ నెల 15-02-2026 ఆదివారం నుండి మూడు రోజులపాటు జరిగే తిరుణాలకు అన్ని ఏర్పాట్లు చేశారు. పోలీస్ సీసీ కెమెరాల మధ్య ఈ మూడు రోజులు పాటు మహాశివరాత్రి వేడుకలను నిర్వహించనునట్లు నిర్వాహకులు తెలిపారు

# LOC.. అందజేత



**మైలవరం,ఫిబ్రవరి: 14( లక్ష్యం ప్రతినిధి )**

ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం, గణపవరం గ్రామానికి చెందిన.. మల్లికేశ్వరపు శివన్నారాయణ గారు.. అనారోగ్య సమస్యతో బాధపడుతుండగా.. గణపవరం గ్రామ టిడిపి నాయకులు.. మండల క్లస్టర్ ఇంచార్జ్, ఎన్.శ్యాం ప్రసాద్ ఈ విషయాన్ని మైలవరం ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకువెళ్లగా.. వెంటనే.. ఒక్కరోజులోనే 1,04,152,/- రూపాయల.. "ఎల్ఓసి" కాపీని చేతిలో పెట్టి, ఆ కుటుంబాన్ని ఆదుకొని, ధైర్యం చెప్పారు.. అలానే నిరుపేదల పాలిట వరంలా, తన,మన తారతమ్యం లేకుండా.. LOC లను, CMRF చెక్కులను, నియోజకవర్గ వ్యాప్తంగా.. కోట్లాది రూపాయలను, ఎంతోమంది పేదవాళ్ల వైద్య సహాయార్థం అందిస్తూ, నిరంతరం పనిచేస్తున్న.. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి,. మైలవరం శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ గారికి, అనారోగ్యం, ప్రమాదాల బారిన పడి,ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న, పొందిన, పేద, మధ్య తరగతి ప్రజలందరూ రుణపడే ఉంటారని,.. ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తున్న వసంత కృష్ణ ప్రసాద్ గారికి మైలవరం నియోజకవర్గ ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటూ . ఈ యొక్క కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు.. జె. గోపాలస్వామి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి వేములు బాబు . అక్కల రమణారెడ్డి, ఉమ్మా రమణారెడ్డి గుంటకవెంకటేశ్వరరెడ్డి (నాని)గారు, P. అంబేద్కర్ గుణగంటి రాజేష్, నిమ్మకూరి జమలయ్య,బెల్లంకొండ రాజేష్,తాళ్ల రామకృష్ణ, మిక్కిలి వెంకట్రావు,p జాన్ రామారావు టి. రామచంద్రరావు తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు

# ఘనంగా ఎమ్మెల్యే నసీర్ జన్మదిన వేడుకలు



**గుంటూరు ఫిబ్రవరి 14 (లక్ష్యం న్యూస్ )**

ఎమ్మెల్యే నసీర్ జన్మదిన వేడుకలు నగరంలో విస్తృతంగా జరిగాయి. జలగం రామారావు హై స్కూల్ లో తెలుగుదేశం పార్టీ తూర్పు నియోజకవర్గ వాణిజ్య విభాగ నేత సిక కొల్లి అభినేష్, తదితరుల ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు జరిగాయి. పదవ తరగతి చదివే పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ప్యాడ్లు, స్కేల్స్,పెన్నులు, పెన్సిల్స్ ఇతర విద్యా పరికరాలు, అల్పాహారంపంపిణీ చేశారు. ఈ సందర్భంగాఅభినేష్, సత్యం మాట్లాడారు. తూర్పు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, ఉన్నత పదవులతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. నసీర్ జన్మదిన సందర్భంగా మున్సిపల్ పాఠశాల విద్యార్థులకు ఈ వితరణ నిర్వహించినట్లు అభినేష్ సత్యం వివరించారు. జిల్లా టిడిపి కార్యాలయంలో నజీర్ జన్మదిన వేడుకలుఅట్టహాసంగా జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే బర్త్ డే కేకును టిడిపి సీనియర్ నాయకులు దాసరి రాజా మాస్టర్,మల్లి, కార్పొరేటర్ పోతురాజు సమత,గాలి సతీష్,పఠాన్ జమీర్ కట్ చేసి పార్టీ శ్రేణులతో ఆనందాన్ని పంచుకున్నారు. అనంతరం కార్యకర్తలకు ఫ్రూట్స్ పార్టీ కార్యాలయ సిబ్బందికి బట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్యే నసీర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో పాటు అష్టైశ్వర్యాలతో తులతూగాలని ఆకాంక్షించారు. అలాగే రాజకీయంగా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అభిలషించారు. ఎమ్మెల్యే నసీర్ ఆధ్వర్యంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గం బ్రహ్మాండంగా అభివృద్ధి సాధించిందని వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొనకళ్ళ సత్యం,చల్లా చిన్న ఆంజనేయులు,బుజ్జి,గోళ్ళ ప్రభాకర్,నల్లపునేని విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సంజీవయ్య జీవితం ఆదర్శప్రాయం



**(టంగుటూరు) కొండేపి ఫిబ్రవరి 14 లక్ష్యం న్యూస్:**

దామోదరం సంజీవయ్య 105వ జయంతి సందర్భంగా, స్థానిక అంబేద్కర్ పార్కు నందు అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ముందుగా దామోదరం సంజీవయ్య చిత్రపటానికి అంబేద్కర్ నగర్ వాసులు, పెద్దలు, యూత్, పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా రాష్ట్ర మాల ఉద్యోగ సంఘ అధ్యక్షులు అశోక్ బాబు మాట్లాడుతూ. ఈ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎలక్షన్ల ముందు దామోదరం సంజీవయ్య ఇంటిని మ్యూజియంగా మారుస్తామని, ఆయన పేరును ఎలక్షన్లకు ఉపయోగించుకొని అనంతరం తనదైన పందాలో మర్చిపోవడం ఘోరమని గుర్తు చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆ మహనీయుని ఇంటిని పర్యాటక స్థలం గానో, మ్యూజియంగానో, మార్చాలని డిమాండ్ చేశారు. మన భారతదేశానికి మొట్టమొదటి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య అనీ, ఆయన నిస్వార్ధమైన రాజకీయ సేవకుడిని అన్నారు. మనం ఈరోజు ఇస్తున్నటువంటి వృద్ధాప్య పింఛన్లు ఆనాటి దామోదరం సంజీవయ్య ఆలోచనలేనని, అంతేకాక బీసీలకు మండల కమిషన్ రిపోర్ట్ కన్నా ముందే 27% రిజర్వేషన్ అమలు చేసినటువంటి మహనీయుడని, కాపులకు రిజర్వేషన్ అమలు చేసినటువంటి మహోన్నతుడని, ప్రమోషన్లలో రిజర్వేషన్లు అమలు చేసినటువంటి నిజమైన అంబేద్కర్ వారసుడని, సమాజంలో ప్రతి ఒక్కరి కోసం పరిత పంచి, చివరకు తనకు మంచి ఇల్లు కూడా లేనటువంటి జీవితం గడిపినటువంటి ఆదర్శప్రాయుడని అశోక్ బాబు కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ నగర్ నాయకులు దుగ్గిరాల పేర్రాజు, మాట్లాడుతూ దామోదర సంజీవ జీవితం నేటి యువతకి ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో తుల్లిబిల్లి క్రాంతికుమార్, కస్సుర్తి రాజు, నత్తల ధన కోటేశ్వరరావు, దేవరపల్లి రాము,దుగ్గిరాల బుజ్జి ,దేవరపల్లి ప్రశాంత్ ,మద్దిరాల సాయి, నాని, బాబురావు, బుర్రి చంద్ర, టి .శ్రీకాంత్ ఇంకా యువకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# మెడికల్‌ఫార్మా మాఫియాపై ఉక్కు పాదం మోపండి

**గుంటూరు ఫిబ్రవరి 14 (లక్ష్యం న్యూస్)**



మెడికల్, ఫార్మా రంగాల్లో పెరుగుతున్న అవినీతి, దోపిడీకిఅడ్డుకట్ట వేయాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు ముప్పాళ్ళ నాగేశ్వరరావు, రాష్ట్ర నేత జంగాల అజయ్ కుమార్ జిల్లా కార్యదర్శి కోట మాల్యాద్రి డిమాండ్ చేశారు. జిల్లా సిపిఐ సమితి ఆధ్వర్యంలో శనివారం గుంటూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించారు. ప్రజారోగ్యం ప్రభుత్వ బాధ్యత, రాజ్యాంగ హక్కు అని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు ముప్పాళ్ల నాగేశ్వరరావు పేర్కొన్నారు. నాణ్యమైన ఆరోగ్యసేవలు అందించకపోతే జాతీయ స్థాయిలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఫార్మా కంపెనీలు, కార్పొరేట్ ఆసుపత్రుల అధిక ధరలు, నాసిరకం మందుల విక్రయాలు, అద్దె సర్టిఫికెట్లతో ఫార్మాసిస్టులు లేకుండా మందుల అమ్మకాలు వంటి అక్రమాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ, ప్రైవేట్ కళాశాలల్లో స్టైఫండ్ ఎగవేతపై చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి కోటా మాల్యాద్రి అధ్యక్షత వహించగా, నగర కార్యదర్శి ఆకిటి అరుణ్ కుమార్, జిల్లా సహాయ కార్యదర్శులు చిన్ని తిరుపతయ్య, మేడా హనుమంతరావులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# యల్.బి .ఆర్.సి.ఇ లో ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

















**మైలవరం, ఫిబ్రవరి: 14( లక్ష్యం ప్రతినిధి )**

స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్విహించారు. ఈ కార్యక్రమానికి హానరరీ ఛైర్మన్ & కో ఫౌండర్ శ్రీ.లకిరెడ్డి జయ ప్రకాష్ రెడ్డి , ఛైర్మన్ శ్రీ లకిరెడ్డి ప్రసాద్ రెడ్డి ముఖ్య అతిధులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా జయ ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు వివిధ దేశాలలో ఉన్నతమైన ఉద్యోగాలను నిర్వహిస్తున్నందుకు హర్షం వ్యక్తం చేశారు పూర్వ విద్యార్థులు తమకు వీలున్నప్పుడు కళాశాలకు విచ్చేసి తగు సలహాలు ప్రస్తుత విద్యార్థులకు వారి యొక్క అనుభవాలను పంచుకోవాలని తెలిపారు. కళాశాల ఛైర్మన్ లకిరెడ్డి ప్రసాద రెడ్డి లో మాట్లాడుతూ పూర్వ విద్యార్ధుల సహకారం ఎంతో అవసరమని మరియు పూర్వ విద్యార్థిని, విద్యార్థులు దేశ, విదేశాల నుండి పాల్గొని వారి విలువైన సలహాలను పంచుకున్నశీదుకు కృతజ్ఞతలు తెలియచేసారు. కళాశాల ప్రెసిడెంట్ శ్రీ.జి.శ్రీనివాస రెడ్డి ప్రసంగిస్తూ ప్రతి సంవత్సరం ఫిబ్రవరి రెండవ శనివారంను "పూర్వ విద్యార్థుల దినోత్సవం"గా జరుపుతున్నామని , కళాశాలలో AICTE – ఐడియా ల్యాబ్ కు పూర్వ విద్యార్థులు తమ వంతు సహాయం చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు ప్రసంగిస్తూ యల్.బి.ఆర్.సి.ఇ విద్యార్థిని, విద్యార్థులు వివిధ రంగాలలో ఎంతో ప్రతిభ కనపరుస్తున్నారని, వివిధ స్థాయిలలో కంపెనీ యజామాన్యాల నుండి, ప్రతినిధుల నుండి ప్రశంసలు అందుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న పూర్వ విద్యార్థులు ఈ కళాశాలలో చదువుకొని ఉన్నత స్థానానికి చేరుకున్నందుకు ఆనందంగా ఉన్నదని తెలిపారు అనంతరం కళాశాలకు విచ్చేసిన పూర్వ విద్యార్థిని, విద్యార్థులు తమ పని చేస్తున్న కంపెనీలోని అనుభవాలను తమ అధ్యాపకుల ముందు వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో 2001–2005 బ్యాచ్ విద్యార్థులు రీ యూనియన్ మరియు మిగతా సంవత్సరాల వివిధ విభాగాలకు చెందిన 200మందికి పైగా పూర్వ విద్యార్థిని, విద్యార్థులు, హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కళాశాల లకిరెడ్డి బాలిరెడ్డి ఛారిటబుల్ ట్రస్టీలు లకిరెడ్డి పసంద్ కుమార్ రెడ్డి , లకిరెడ్డి రాజ్ కుమార్ రెడ్డి , గోగులమూడి సాంబశివా రెడ్డి , వైస్ ప్రిన్సిపాల్ .బి.రమేష్ రెడ్డి డీన్స్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, వివిధ విభాగాలకు చెందిన కో ఆర్డినేటర్స్ మరియు స్టూడెంట్ కో ఆర్డినేటర్స్ పాల్గొన్నారు . ఈ కార్యక్రమానికి కో ఆర్డినేటర్ గా శ్రీ.టి.అనిల్ రాజు వ్యవహరించారు.

# ఏపీ బడ్జెట్ లో బీసీలతో పాటు అన్ని వర్గాలకు పెద్దపీట

**గుంటూరు ఫిబ్రవరి 14 (లక్ష్యం న్యూస్)**



అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ అన్ని వర్గాల సంక్షేమం, సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో బీసీలకు అధిక నిధులు కేటాయించడం పట్ల గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం అసెంబ్లీ సమావేశాలకు హాజరైన అనంతరం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమెమాట్లాడారు. ఏపీ బడ్జెట్ రాష్ట్ర ప్రజలందరికీ మేలు చేసే విధంగా రూపుదిద్దుకుందని, గత ప్రభుత్వం బీసీలను విస్మరించిందని, ప్రస్తుత ప్రభుత్వం అన్ని ప్రాంతాలను సమాన దృష్టితో చూస్తోందని స్పష్టం చేశారు. ఉత్తరాంధ్ర నుంచి రాయలసీమ వరకు సమగ్ర అభివృద్ధి సాధించాలనే సంకల్పంతో బడ్జెట్ రూపొందించామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. రాష్ట్రానికి విభజనతో జరిగిన నష్టంతో పాటు గత ప్రభుత్వ పాలన వల్ల ఆర్థిక విధ్వంసం చోటుచేసుకుందని పేర్కొంటూ, ఆ పరిస్థితులను సరిదిద్దడానికి రెండేళ్ల సమయం సరిపోదని చెప్పారు. అయినప్పటికీ రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు కృషి చేశామని, స్వర్ణాంధ్ర విజన్-2047" లక్ష్యంతో 2025 బడ్జెట్ ప్రవేశపెట్టామని, 2024లో ప్రవేశపెట్టిన బడ్జెట్ గత ప్రభుత్వ తప్పిదాలను సరిదిద్దే దిశగా ఉండగా, ఈసారి భవిష్యత్ అభివృద్ధికి బాటలు వేస్తున్నామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. ఏపీ అభివృద్ధికి ఈ బడ్జెట్ దోహదపడుతుందని, "హెల్తీ-వెల్తీ-హ్యాపీ స్టేట్" లక్ష్యం సఫలీకృతమవుతుందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం సహకారం అత్యంత అద్భుతంగా ఉందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి కృతజ్ఞతలు తెలిపారు. ఈ బడ్జెట్ స్వర్ణాంధ్రప్రదేశ్‌కు నాంది పలికే దిశగా రూపుదిద్దుకుందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్పష్టం చేశారు.

# ప్రత్యేక పిల్లలకు దుస్తుల పంపిణీ.. మైలవరంలో ఆరాధ్య ట్రస్ట్ సేవా యజ్ఞం

**మైలవరం, ఫిబ్రవరి :14( లక్ష్యం ప్రతినిధి )**



ఆరాధ్య ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మానశిక వికలాంగ పిల్లలకు దుస్తులు, మరియు ప్రత్యేక విందు ఏర్పాటు చేయడం జరిగినది. యునైటెడ్ క్రిస్టియన్ చర్చి ఆఫ్ ఇండియా కేతనకొండ వారి ఆధ్వర్యంలో రాజాపేట, మైలవరం గ్రామం నందు స్ప్రింగ్స్ ప్రత్యేక పిల్లల పాఠశాలలోని పిల్లలకు పెనుమూడి రవితేజ, ఐ.ఆర్. ఎస్. రైల్వే డివిజినల్ ఎలక్ట్రికల్ ఆఫీసర్ మరియు వీరి సతీమణి రేచల్ ప్రభుత్వ వైద్యాధికారి ముఖ్య అతిధులుగా పాల్గొని, ప్రత్యేక పాఠశాలలోని పిల్లలకు నూతన దుస్తులు మరియు ప్రత్యేక విందు ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా రవితేజ మాట్లాడుతూ సమాజంలో నిర్లక్ష్యానికి గురైన వారిని అక్కున చేర్చుకొని, వారికి విద్యాబుద్ధులు, వైద్యం, భోజనసదుపాయం కల్పించుచున్నటువంటి సంస్థ ప్రతినిధులను అభినందించి, దాతృత్వమే దైవ సేవ అని కొనియాడారు. దాతలను యునైటెడ్ క్రిస్టియన్ చర్చి ఆఫ్ ఇండియా, అధినేత నలకుర్తి ఇమ్మానియేలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆరాధ్య ట్రస్ట్ ఛైర్మన్ ఎన్.వందనందాస్, వి.రమేష్బాబు, ప్రత్యేక పాఠశాల ఉపాధ్యాయురాలు ప్రత్యూష, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




## ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటుకై 18 "చలో విజయవాడ - రా కదలిరా : జై భీమ్ జై మాదిగ దళిత సంఘాల పిలుపు

**తెనాలి ఫిబ్రవరి 14 లక్ష్యం న్యూస్:**

టి.ఎం.రమేష్ మాదిగ హత్యకాండపై ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయడానికి జై భీమ్, జై మాదిగ దళిత సంఘాలు ఈనెల 18వ తేదీన చలో విజయవాడ పిలుపునిస్తూ రా కదలిరా ,న్యాయం కోసం ,అని నినదిస్తున్నారు. ప్రభుత్వం దిగివచ్చి, ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి రమేష్ మాదిగ కుటుంబానికి న్యాయం చేసే వరకు తమ పోరాటం ఆగదని, ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయాల్సిందేనని, గ్రామాల్లోని దళిత యువత స్పష్టం చేస్తున్నారు.

# వైసీపీకి పెద్దన్నయ్య పాత్ర ఎవరిది...

నెల్లూరు, ఫిబ్రవరి 14, లక్ష్యం న్యూస్

సింహం సింగిల్.. మాది ఎప్పుడు ఒంటరి పోరాటమే. కాంగ్రెస్ పార్టీ నే లెక్క చేయలేదు.. సోనియా గాంధీనే ఖాతరు చేయలేదు.. ఇలా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేయని ప్రకటన లేదు. పెద్ద పెద్ద డైలాగులు ఆ పార్టీ శ్రేణులకు వెన్నతో పెట్టిన విద్య. అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజకీయ ప్రయాణాన్ని గమనిస్తే ఒక విచిత్రమైన పరిస్థితి కనిపిస్తుంది. ఒక బలమైన ప్రాంతీయ పార్టీగా చెప్పుకుంటూనే.. కష్టం వస్తే బిజెపి సాయం తీసుకోవడం.. అదే బిజెపికి జాతీయస్థాయిలో మద్దతు తెలపడం ఇట్టే అర్థమవుతుంది. అయితే ఇదంతా రాష్ట్ర ప్రయోజనాల కోసం కాదు. వ్యక్తిగత కేసులతో పాటు రాజకీయ ప్రయోజనం కోసమే. అయితే ఇప్పుడు కూడా బిజెపి తమను కాపాడుతోందని బిల్డప్ ఇస్తున్నారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు.తాజాగా టీటీడీ లడ్డు వివాదానికి సంబంధించిన అంశాలతో రాజకీయ ప్రకంపనలు రేగుతున్నాయి ఆంధ్ర ప్రదేశ్ లో. ఇప్పుడు కూడా బిజెపి తమ వెనుక ఉందని ప్రచారం చేసుకుంటున్నాయి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు. అయితే జగన్మోహన్ రెడ్డి పై ఉన్న పాత కేసులు, వివేకా హత్య నుంచి మొదలుకొని తాజా స్కామ్ ల వరకు దర్యాప్తు చూస్తే ఒక అడుగు ముందుకు.. నాలుగు అడుగులు వెనక్కి అన్నట్టు ఉంది. తమ వెనుక బిజెపి ఉందని వైసీపీ నేతలు చెబుతున్నారు అంటే రాజీ పడినట్టే కదా. అయితే బలమైన ప్రాంతీయ పార్టీ అని చెప్పుకునే వైయస్సార్ కాంగ్రెస్ లేనిపోని ప్రగల్భాలు పలకడం ఏమిటంటే.. పోనీ ఏదో రాష్ట్ర ప్రయోజనాల కోసం చేస్తున్నారు అంటే అది కాదు. కేవలం జైలు శిక్షలతో పాటు కేసుల కోసమే అన్నది బహిరంగ రహస్యం. విశ్వసనీయత అనే పెద్ద మాటలు వాడితే ఆ పార్టీకే నష్టం.ప్రస్తుతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని కాపాడాల్సిన అవసరం భారతీయ జనతా పార్టీకి లేదు. ఎందుకంటే సిద్ధాంత పరంగా కూడా ఆ రెండు పార్టీల భావజాలం వ్యతిరేకమే. ఎందుకంటే దళితులతో పాటు మైనారిటీ ఓటు బ్యాంకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఉంటుంది. ఆ రెండు వర్గాలు భారతీయ జనతా పార్టీకి వ్యతిరేకమే. రెండు పార్టీల మధ్య పొత్తు కుదిరే పని కాదు. గెలిచిన తర్వాత చట్టసభల్లో కేవలం మద్దతు మాత్రమే తెలుపుకోగలరు. అయితే ఏపీలో కూటమిలో ఉన్న బిజెపి మిగతా రెండు పార్టీలతో పోల్చుకుంటే తమను టార్గెట్ చేయడం లేదన్నది వైసీపీ మాట. అయితే ఏపీలో ఎలాగు పొత్తులో భాగంగా సీట్లతో పాటు ఓట్లు పెంచుకుంటుంది బిజెపి. కానీ వైసిపి చేస్తున్న ప్రచారానికి చెక్ చెప్పకుంటే మాత్రం బిజెపికే నష్టం. ఇప్పటికే వైసిపి తప్పులను ఎత్తిచూపుతోంది నేషనల్ మీడియా. మరోవైపు బిజెపి హిందుత్వవాదంతో బలంగా ముందుకు వెళుతుండగా.. ఆ వాదానికి తూట్లు పొడిచేలా వైసిపి ఏపీలో వ్యవహరించిందన్నది ప్రధాన ఆరోపణ. అటువంటి పార్టీతో అంటగాకడం నష్టమే. అయితే బిజెపిలో ఎటువంటి లోపం లేకపోయినా.. వైసిపి మాత్రం బిజెపి నీడలో ఉండాలని ప్రచారం చేసుకోవడం మాత్రం కాషాయ దళానికి నష్టం. తెలుసుకోకుంటే ఆ పార్టీకి ముప్పు.

# వెంకటేశ్వర స్వామి వారికి గానామృతం




**తెనాలి, ఫిబ్రవరి 14 (లక్ష్యం న్యూస్, డెల్టా బ్యూరో)**

స్థానిక బాలాజీరావు ప్రియా థియేటర్ ఎదుట కోట బద్రీనాథ్ గుప్తా స్థలం నందు శ్రీ విఖనస శ్రీనివాస ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏడుకొండలస్వామికి ఏడు శనివారములు శ్రీ వెంకటేశ్వర స్వామి గానామృత కార్యక్రమం 34 వ శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు.తొలుత స్వామివారికి విశేష పూజా కార్యక్రమాలను మహిళలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి సంకీర్తన బృందం అధ్యక్షురాలు మూర్తి అనురాధ నేతృత్వంలో బృంద సభ్యులు ,మహిళా భక్తులు శ్రీ వెంకటేశ్వర స్వామి గానామృతాన్ని ఆలపించారు. కార్యక్రమంలో పలువురు భక్తులు సుమారు 10 అడుగుల భూదాన విరాళమును ట్రస్ట్ సభ్యులకు అందజేసారు .ఈ సందర్భంగా ట్రస్టు నిర్వాహకులు ఆర్. వి . కిరణ్ కుమార్ మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర స్వామి గానామృతం కార్యక్రమం ఏడు శనివారాలు పాటు నిర్వహించడం జరుగుతుందని, పేర్కొన్నారు. ఏడు పర్యాయాల పాటు నిర్వహించే గానామృతం, ఐదో పర్యాయం కూడా కొనసాగుతుందని తెలిపారు. రానున్న రోజుల్లో ట్రస్టు ఆధ్వర్యంలో సుందర మనోహరంగా నారాయణ అష్టాక్షరి దివ్య క్షేత్రం నిర్మించనున్నట్లు తెలిపారు . దివ్య క్షేత్రం నిర్మాణానికి భక్తుల నుండి భూ దాన విరాళం సేకరించడం జరుగుతుందని ,దాతలు తమకు తోచిన విరాళం అందజేసి సహకరించాలని కోరారు. గానామృతం అయిదో పర్యాయం ముగింపు సందర్భంగా ఫిబ్రవరి 21వ తేదీన శ్రీ మహా సుదర్శన హోమం నిర్వహించనున్నట్లు కిరణ్ కుమార్ తెలిపారు. ట్రస్ట్ విద్యా కమిటీ అధ్యక్షులు కోట బద్రీనాథ్ గుప్తా మాట్లాడుతూ ట్రస్టు ఆధ్వర్యంలో చేపట్టిన నారాయణ అష్టాక్షరి దివ్య క్షేత్రానికి భక్తులు విరాళం అందజేయవలసిందిగా కోరారు. ఇంటర్మీడియట్ పరీక్షల నేపథ్యంలో 22వ తేదీన హయగ్రీవ స్వామికి విశేష పూజలు నిర్వహించి విద్యార్థులకు ఉచితంగా పూజా పెన్నులు పంపిణీ చేయడం జరుగుతుందని, తెలిపారు. విద్యార్థులు కార్యక్రమం లో పాల్గొని స్వామి ఆశీస్సులు పొందాలన్నారు .కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మూర్తి వెంకటేశ్వరరావు, మడుపల్లి చంద్రశేఖర్, జంజం రామారావు, గుడివాడ బాలకృష్ణ,రొంపిచర్ల సురేష్, మాజేటి వెంకటేష్ ,గోలి సోమశేఖర్, వెచ్చా కిషోర్, బచ్చు లీలా ప్రసాదరావు, కోట రవిశంకర్, ,సంకీర్తన బృందం సభ్యులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఆ మహాసభలు జయప్రదం చేయండి



**పర్చూరు ఫిబ్రవరి 14 లక్ష్యం న్యూస్:**

లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ వారు విజయవాడలో నిర్వహిస్తున్న మహాసభలకు తమ మద్దతు సహకారం అందిస్తామని పర్చూరు అంబేద్కర్ సేవ సమితి సభ్యులు తెలిపారు. ఎరుకుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మోహన్ కుమార్ ధర్మ మాట్లాడుతూ రాజ్యాంగాన్ని కాపాడుకుందాం అని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పర్చూరు లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నారు మతోన్మాదులను తరిమి కొడతాం అని నినాదాలు చేస్తూ భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో అంబేద్కర్ సేవాసమితి అధ్యక్షులు నలిగల కిషోర్ బాబు, గేర స్వరాజ్, ముస్లిమ్స్ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# సిమెంట్ బల్లలు బహుకరణ



**పెదకాకాని, ఫిబ్రవరి 14. లక్ష్యం న్యూస్ :**

పెదకాకాని గ్రామ వాస్తవ్యులు శ్రీ మల్లేశ్వరస్వామి సేవా సమితి అధ్యక్షులు బోయపాటి వెంకట రమణ దంపతులు భక్తుల సౌకర్యార్థం రూ. 63,000/లు విలువ చేయు10 సిమెంట్ బెంచ్‌లను శనివారము ఉదయం ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్, పాలకమండలి ఛైర్మన్ కోసూరి పూర్ణచంద్రరావు ద్వారా దేవస్థానమునకు అందజేసినట్లు ఆలయ ఉపకమీషనరు తెలిపారు. ఈ కార్యక్రమములలో శ్రీ మల్లేశ్వరస్వామి సేవా సమితి సంయుక్త కార్యదర్శి కంభంపాటి వెంకయ్య, కోశాధికారి పత్తిపాటి వెంగయ్య, కార్యనిర్వహక సభ్యులు రేఖా ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.కంభంపాటి వెంకయ్య ప్రస్తుత ధర్మకర్తలమండలి సభ్యునిగా ఉన్నారు.

# జోష్ నింపుతున్న ఆత్మీయ కలయిక...



విజయవాడ, ఫిబ్రవరి 14, లక్ష్యం న్యూస్

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో యువనేత, విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సరికొత్త రాజకీయ ఒరవడికి శ్రీకారం చుట్టారు. కేవలం పాలన, రాజకీయాలకే పరిమితం కాకుండా, ప్రజాప్రతినిధులతో కుటుంబ సభ్యుల తరహా బంధాన్ని పటిష్టం చేసుకునే దిశగా ఆయన అడుగులు వేస్తున్నారు. “ఆత్మీయ కలయిక ? ఇల్లే వేదిక” పేరుతో లోకేష్ చేపట్టిన ఈ వినూత్న కార్యక్రమం ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.సాధారణంగా రాజకీయ భేటీలు అంటే వ్యూహాలు, ప్రతివ్యూహాలు, విమర్శలు, ప్రతివిమర్శలతో కూడి ఉంటాయి. కానీ, లోకేష్ నిర్వహిస్తున్న ఈ సమావేశాలు అందుకు పూర్తి భిన్నం. ఉండవల్లిలోని తన నివాసంలో పార్లమెంటు నియోజకవర్గాల వారీగా ప్రజాప్రతినిధులను వారి కుటుంబ సభ్యులతో సహా ఆహ్వానించి, ఒక ఆత్మీయ విందును ఏర్పాటు చేయడం ద్వారా లోకేష్ అందరినీ ఆశ్చర్యపరిచారు.ఈ నూతన సంప్రదాయానికి తొలి వేదికగా మచిలీపట్నం పార్లమెంటు నియోజకవర్గం నిలిచింది. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరుగుతున్న తరుణంలో, ఎమ్మెల్యేలు తమ కుటుంబాలతో సహా లోకేష్ నివాసానికి తరలివచ్చారు. మంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యేలు యార్లగడ్డ వెంకట్రావు, కాగిత కృష్ణప్రసాద్, మండలి బుద్ధప్రసాద్, వర్ల కుమార్ రాజా, బోడే ప్రసాద్, చీఫ్ విప్ జి.వి. ఆంజనేయులు తమ కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. పార్లమెంటు సమావేశాల వల్ల ఎంపీ బాలశౌరి, విదేశీ పర్యటనలో ఉన్న కారణంగా వెనిగండ్ల రాము ఈ సమావేశానికి హాజరుకాలేకపోయారు.ఈ కలయికలో లోకేష్ చూపిన ఆతిథ్యం ప్రత్యేకంగా నిలిచింది. తన నియోజకవర్గమైన మంగళగిరిలోని చేనేత కార్మికుల నైపుణ్యానికి గుర్తింపుగా, వచ్చిన ఆడపడుచులందరికీ మంగళగిరి పట్టుచీరలను బహుకరించి తన ఆత్మీయతను చాటుకున్నారు. ఇది కేవలం బహుమతి మాత్రమే కాదు, తన నియోజకవర్గ నేతన్నల పట్ల ఆయనకున్న గౌరవానికి, అతిథుల పట్ల ఉన్న మర్యాదకు నిదర్శనం.ఈ సమావేశంలో కేవలం మాటలు, ముచ్చట్లే కాదు.. బాధ్యత కూడా కనిపించింది. గతంలో ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు ఇచ్చిన వినతులపై ప్రభుత్వం తీసుకున్న చర్యలు, వాటి తాజా స్థితిగతులపై ఒక సమగ్ర నివేదికను లోకేష్ వారికి అందజేశారు. సమస్యలు చెప్పడమే కాదు, వాటి పరిష్కారం ఎక్కడి వరకు వచ్చిందో అధికారికంగా నివేదిక ఇవ్వడం లోకేష్ పనితీరులోని పరిణతిని చూపిస్తోందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారుఈ తరహా సమావేశాల వల్ల పార్టీ నాయకులను కేవలం రాజకీయ యంత్రాలుగా కాకుండా, ఒక కుటుంబంగా భావించడం వల్ల వారిలో పార్టీ పట్ల విధేయత, ఉత్సాహం పెరుగుతాయి. చంద్రబాబు క్రమశిక్షణకు మారుపేరైతే, లోకేష్ ఆ క్రమశిక్షణకు ‘ఆత్మీయత’ను జోడించి తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును తెచ్చుకుంటున్నారు. ఎమ్మెల్యేల నుంచి నేరుగా నియోజకవర్గ సమస్యలను తెలుసుకోవడం, వాటిపై ఫీడ్ బ్యాక్ ఇవ్వడం ద్వారా పాలనలో వేగం పెరుగుతుంది. ప్రజాప్రతినిధుల కుటుంబ సభ్యులతో మమేకం కావడం ద్వారా, నాయకులకు ఇంటి నుంచే పూర్తి మద్దతు లభించేలా చేయడం లోకేష్ దార్శనికతకు అద్దం పడుతోందిలోకేష్ చేపట్టిన ఈ ఆత్మీయ కలయిక కార్యక్రమం టీడీపీలో కొత్త జోష్ నింపుతోంది. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ముగిసే లోపు రాష్ట్రంలోని అన్ని పార్లమెంటు నియోజకవర్గాల నేతలతో ఇటువంటి భేటీలు జరగనున్నాయి. ఇది కేవలం ఒక డిన్నర్ మీటింగ్ మాత్రమే కాదు, భవిష్యత్తు నాయకత్వ పటిమను, పార్టీ పట్ల లోకేష్‌కు ఉన్న చిత్తశుద్ధిని చాటిచెప్పే ఒక రాజకీయ సంస్కరణగా చెప్పవచ్చు.ఇక మండలిలో అయితే. పాలనను గాడిలో పెడుతూ అభివృద్ధితోపాటు సంక్షేమానికి ప్రాధాన్యమిస్తోంది కూటమి. అయితే అంతకుముందు ఉన్న ప్రభుత్వం పెండింగ్లో పెట్టిన చాలా వాటిని పూర్తిచేస్తూ.. కొత్త వాటికి చెల్లింపులు చేస్తోంది. తాజాగా విద్యార్థులకు సంబంధించిన ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు 1200 కోట్ల రూపాయలను విడుదల చేసింది. ఈ నేపథ్యంలో మంత్రి నారా లోకేష్ శాసనమండలిలో కీలక ప్రకటన చేశారు. జగన్ సర్కార్ 4వేల కోట్లను బకాయి పెట్టిందని గుర్తు చేశారు. దీనిపై శాసనమండలిలో వైసిపి పక్ష నేత బొత్స సత్యనారాయణ అభ్యంతరం వ్యక్తం చేశారు. మంత్రి లోకేష్ తీరును తప్పుపడుతూ.. సభ నుంచి వాకౌట్ చేశారు.ప్రభుత్వ విద్యావ్యవస్థకు సంబంధించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శాసనమండలిలో పలు అంశాలను ప్రస్తావించింది.. ఈ క్రమంలో విశాఖలో గీతం విద్యాసంస్థల భూ కేటాయింపులతో పాటు వివిధ పరిశ్రమలు, సంస్థలకు భూ కేటాయింపుల విషయమై బొత్స ప్రస్తావించారు. ఈ నేపథ్యంలో మంత్రి నారా లోకేష్ స్పందించారు. నిబంధనలకు విరుద్ధంగా భూ కేటాయింపులు జరిపితే.. దానిని నిరూపిస్తే.. మంత్రి పదవికి రాజీనామా చేస్తానని సవాల్ చేశారు. ఇటువంటి పరిస్థితుల్లో మంత్రిగా బొత్స ఉండే సమయంలో విజయనగరం జిల్లాలో ఆయన కుటుంబ సభ్యులు.. కోట్లాది రూపాయల భూములను కారు చౌకగా కొట్టేసారని మీడియాలో కథనాలు వచ్చాయి. దీనిపై శుక్రవారం చర్చ జరిగే అవకాశం ఉందని ప్రచారం నడిచింది. ఇటువంటి పరిస్థితుల్లో మంత్రి బొత్స ప్రభుత్వ విధానాన్ని నిరసిస్తూ వైసిపి సభ్యులతో కలిసి శాసనమండలిని వాకౌట్ చేయడం విశేషం. అంతకుముందు సభలో విద్యావ్యవస్థ పై జరిగిన చర్చలో బొత్సతో మంత్రి నారా లోకేష్ వాగ్వాదానికి దిగారు.వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో మంత్రిగా పనిచేశారు బొత్సపాఠశాల విద్యా శాఖ మంత్రిగా ప్రాతినిధ్యం వహించారు. ఈ క్రమంలో కొన్ని రకాల చెల్లింపులు, సక్రమంగా జరగలేదు. ప్రధానంగా ఫీజు రియంబర్స్మెంట్ నిధులు విడుదల కాకపోవడంతో విద్యార్థులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. దాదాపు నాలుగు వేల కోట్ల రూపాయలను అప్పటి జగన్ సర్కార్ విద్యార్థులకు అందించకుండా ఇబ్బంది పెట్టింది. ప్రైవేటు కాలేజీల్లో చేరే విద్యార్థులకు సైతం ఈ ఫీజు రియంబర్స్మెంట్ ఇస్తామని అప్పట్లో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రకటించింది. దీంతో సామాన్య పేద విద్యార్థులు సైతం ప్రైవేట్ కాలేజీల్లో చేరారు. కానీ ఫీజు రీయంబర్స్మెంట్ మాత్రం చెల్లించలేదు. ఇటువంటి పరిస్థితుల్లో ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులను ఇబ్బంది పెట్టాయి. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ ఫీజు రియంబర్స్మెంట్ నిధులను ప్రాధాన్యత క్రమంలో విడుదల చేస్తూ వస్తోంది. నిన్ననే 1200 కోట్ల రూపాయలను విడుదల చేస్తూ ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఇదే విషయాన్ని లోకేష్ ఈరోజు శాసనమండలిలో ప్రస్తావించేసరికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీలు తట్టుకోలేకపోయారు. అందుకే బొత్స సభను వాకౌట్ చేస్తున్నట్టు ప్రకటన చేసి బయటకు వెళ్లిపోయారు.

# కొరియన్ లవ్ గేమ్...

## - ఢిల్లీలోనే 800 మంది మిస్సింగ్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14, లక్ష్యం న్యూస్**

ధ్రువ సినిమా చూశారా.. అందులో రామ్ చరణ్ శరీరంలో ఒక బగ్ ఉంటుంది. దాని ద్వారా అరవింద్ స్వామి రామ్ చరణ్ మాట్లాడిన మాటలు మొత్తం వింటూ ఉంటాడు. అతడు చేసే పనులకు కౌంటర్ ఇస్తూ ఉంటాడు. రామ్ చరణ్ ను చాలా ఇబ్బంది పెడుతూ ఉంటాడు. అటువంటి బగ్ మన శరీరంలో ఒకటి ఉంటే.. అది కూడా ఒక ఫోన్ రూపంలో ఉంటే.. ఎలా ఉంటుంది.. చదువుతుంటే ఆందోళన కలుగుతుంది కదూ.. మనదేశంలో ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రంలో ఘజియాబాద్ నగరంలో ముగ్గురు సోదరీమణులు ఒకరి వెంట ఒకరు బలవంతంగా చనిపోయారు. దీని వెనుక భయంకరమైన కారణాలు ఉన్నాయి.రియన్ సినిమాలు అంటే చాలా ఇష్టం. కొరియన్ డ్రామాలు బాగుంటాయి. కొరియన్ సినిమాలలో నేపథ్య సంగీతం అద్భుతంగా ఉంటుంది. ప్రారంభం నుంచి చివరి వరకు కొరియన్ సినిమాల్లో డ్రామా.. ఉత్కంఠ..ముని వేళ్ళ మీద నిలబెట్టే ఉద్వేగం ఇలా చాలా ఉంటాయి. అందువల్లే చాలామంది కొరియన్ సినిమాలను ఇష్టపడుతుంటారు.ప్రపంచానికి భిన్నంగా.. ఆలోచించడం కొరియన్ ప్రజలకు ఇష్టం. టెక్నాలజీతో వారు ఒక ఆట ఆడుకుంటారు. అయితే ఇతరుల భావోద్వేగాలను తమ గుప్పెట్లోకి తీసుకోవడం చాలా మంది కొరియన్ ప్రజలకు అలవాటు. దాన్ని ఒక ఆనందంగా వారు భావిస్తుంటారు. ప్రపంచం మొత్తం తమ చేతిలో ఉంది అని అనుకుంటారు. అందువల్లే కొరియన్ నిపుణులు కొంతమంది గేమ్స్ రూపొందించారు. ఈ గేమ్స్ కు సంబంధించిన ఏ వ్యవహారం కూడా అధికారికంగా బయటికి కనిపించదు. తయారీదారులు కూడా వారి వివరాలు బయటపెట్టరు. రకరకాల మాధ్యమాలలో తమ గేమ్స్ గురించి ప్రమోషన్ చేసుకుంటారు. ముఖ్యంగా యుక్త వయసు పిల్లల్ని లక్ష్యంగా చేసుకొని ఏదో ఒక రూపంలో వారికి దగ్గరవుతారు.“నువ్వు స్మార్ట్ గా ఆలోచిస్తున్నావ్. నీ కళ్ళల్లో స్పార్క్ కనిపిస్తోంది. మీ అమ్మానాన్న పెట్టిన పేర్లతోనే నువ్వు ఉంటావా.. ఈ కొరియన్ పేరు ట్రై చెయ్.. అసలు నువ్వు స్కూల్ కి ఎందుకు వెళ్లాలి.. ఈరోజు కాలేజీకి ఎందుకు బంక్ కొట్టకూడదు.. నువ్వు ఒంటరిగా ఉంటూ జీవితాన్ని ఎందుకు ఆస్వాదించకూడదు.. ఈ నాలుగు గోడల మధ్యలోనే నువ్వు స్వేచ్ఛను ఎందుకు కోరుకోకూడదు.. కొత్త కొత్త టాస్క్ లు చేసేయ్. నీకు ప్రతిదీ ఉద్వేగంగా ఉంటుంది. చదువుకుంటే మహా అయితే ఉద్యోగం మాత్రమే చేస్తావు. ఒక కింద బానిసలాగా పనిచేయడం నీకు అవసరమా” ఇలా రెచ్చగొట్టే మాటలు మాట్లాడుతుంటారు.టీనేజ్ పిల్లలలో భావోద్వేగాలు ఎక్కువగా ఉంటాయి. అదే సమయంలో కొరియన్ గేమ్స్ నిర్వాహకులు యూత్ పిల్లలను రెచ్చగొడుతుంటారు. ఒకరకంగా వారిని తమ ఆధీనంలోకి తీసుకుంటారు. ప్రతిరోజు ఒక టాస్క్ ఇస్తూ ఉంటారు. ఆ టాస్క్ పూర్తి చేసిన తర్వాత నువ్వు ప్రపంచంలోనే ధీరుడువి.. నీలాంటి శక్తివంతుడు ఎవరూ లేరు.. ఈ ప్రపంచంతో నీకే సంబంధం.. నీకై నువ్వు ఒంటరిగా వచ్చావు కదా.. ఒంటరిగా వెళ్తే తప్పేంటి అన్నట్టుగా యువతలో లేనిపోని ఉద్వేగాలను నూరిపోస్తుంటారు.ఆ తర్వాత వారిని తమ ఆధీనంలోకి పూర్తిగా తీసుకున్న తర్వాత.. ఈ ప్రపంచం తో నీకు సంబంధం లేదు.. నువ్విక వెళ్ళిపోవచ్చు.. ఈ టాస్క్ లో కనుక నువ్వు చనిపోతే విజేతవు.. అంటూ ఒక రకమైన ఉద్వేగాన్ని రుద్దుతారు. ఫలితంగా ఇదంతా నిజమే అని భ్రమపడి పిల్లలు.. కొరియన్ గేమ్స్ నిర్వాహకులు చెప్పినట్టుగా చేస్తుంటారు. చివరికి వారు తన ప్రాణాలను కూడా కోల్పోతుంటారఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రంలోని ఘజియాబాద్ నగరంలో జరిగింది పైతరహా దారుణమే. అయితే ఇప్పటికీ ఈ విషయంలో ఇంకా కొన్ని తెలియని నిజాలు బయటికి రావాల్సి ఉంది. ఈ ఘటనలో ఆ ముగ్గురు పిల్లల తండ్రి చెబుతున్న మాటలు పొంతన లేకుండా ఉన్నాయి. ఇంకా దర్యాప్తు సాగుతుంది కాబట్టి ఈ వ్యవహారంలో కొన్ని విషయాలను బయటకు చెప్పడం సాధ్యం కావడం లేదు.ఘజియాబాద్ ఘటన తర్వాత కొరియన్ గేమ్స్ పై చర్చ మొదలైంది. ముఖ్యంగా బ్లూ వేల్ గేమ్ ను బ్యాన్ చేయాలని డిమాండ్ కూడా వ్యక్తం అవుతుంది. వేల్స్ లో బ్లూ వేల్స్ కొన్ని సందర్భాలలో ఒంటరిగా ఉంటాయి. ఆ తర్వాత ఎవరికి చెప్పకుండా తమను తాము బలవంతంగా చంపేసుకుంటాయి. కొరియన్ గేమ్ నిర్వాహకులు కూడా తమ రూపొందించిన ఆటకు బ్లూవేల్ గేమ్ అని పేరు పెట్టారు. అందులో బ్లూ వేల్ మాదిరిగానే చనిపోవాలని టాస్క్ ఇస్తుంటారు.. ఇది పిల్లల మెదడు పైన ఒక రకమైన ప్రభావాన్ని చూపుతుంది. తమకు తెలియకుండా తామే ఆత్మహత్య చేసుకునే విధంగా పురిగొల్పుతుంది.ఘజియాబాద్ ఘటన వెలుగులోకి వచ్చిన తర్వాత ఢిల్లీలో దాదాపు 800 మంది దాకా యువతీ యువకులు మిస్సింగ్ అయ్యారని జాతీయ మీడియాలో వార్తలు వచ్చాయి. దీంతో దేశవ్యాప్తంగా కలకలం నెలకొంది. ఈ నేపథ్యంలో ఢిల్లీ పోలీసులు స్పందించారు. ఘజియాబాద్ ఘటన విషయంలో ఉత్తర ప్రదేశ్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారని.. ఢిల్లీలో 800 మంది యువతీ యువకులు మిస్సింగ్ అవ్వలేదని.. ఇటువంటి తప్పుడు సమాచారాన్ని వ్యాప్తిలోకి తీసుకొస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏది ఏమైనప్పటికీ తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలి. ముఖ్యంగా పిల్లలు ఫోన్లలో ఏం చేస్తున్నారో..ఏం చూస్తున్నారో కనిపెట్టుకొని ఉండాలి.

# అధికార పార్టీకి గౌరవం.. ప్రతిపక్షాలకు సముచితం

హైదరాబాద్, మార్చి 14, లక్ష్యం న్యూస్

సరిగ్గా తెలంగాణ రాష్ట్రంలో ఒక ఐదు సంవత్సరాల క్రితం మున్సిపాలిటీలకు ఎన్నికలు జరిగాయి. అప్పట్లో పెత్తనం మొత్తం కేటీఆర్ ది కాబట్టి.. అడ్డగోలుగా నిబంధనలు మొత్తం మార్చేశాడు. తన పార్టీ మాత్రమే గెలిచే విధంగా విధానాలు రూపొందించాడు. సీన్ కట్ చేస్తే సింహ భాగం మున్సిపాలిటీలలో గులాబీ పార్టీ గెలిచింది. ప్రతిపక్ష కాంగ్రెస్ గెలిచిన చోట కూడా బీఆర్ఎస్ ఆర్థిక బలంతో తొక్కి పారేసింది. క్యాంపు రాజకీయాలు స్టార్ట్ చేసింది.. కొంతమంది అభ్యర్థులను ఏకంగా అపహరించింది. ఇదే ప్రజాస్వామ్యం అంటూ కొత్త సూత్రీకరణకు దిగింది.ఇప్పుడు రేవంత్ పరిపాలన లోకి వద్దాం. ఇదేదో రేవంత్ గురించి భజన చేసే కార్యక్రమం కాదు. ఆయన పరిపాలనకు చిడతలు వాయించే వ్యవహారం అంతకంటే కాదు. బాధ్యత గల మీడియా సంస్థగా మా దృష్టికి వచ్చిన అంశాలను మా వీక్షకులకు అందించడం కోసమే ఈ కథనం పబ్లిష్ చేస్తున్నాం.తెలంగాణకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చాలా తేడా ఉంటుంది. తెలంగాణలో సామాజికంగా.. రాజకీయంగా.. ఇతర వ్యవహారాలలో ప్రజలలో చైతన్యం విపరీతంగా ఉంటుంది. నచ్చిన వాళ్లను తెలంగాణ ప్రజలు నెత్తి మీద పెట్టుకుంటారు. అదే నచ్చని వాళ్ళని అయితే నేలకేసి కొడతారు. ఇందులో ఈ పార్టీ.. ఆ పార్టీ అని తేడా లేదు. అన్నిటికీ ఒకే విధమైన ట్రీట్మెంట్ ఇస్తారు తెలంగాణ ప్రజలు.సరిగ్గా ఐదు సంవత్సరాల క్రితం ఏకపక్షంగా మున్సిపల్ ఫలితాలను సాధించిన గులాబీ పార్టీ.. ఈసారి జరిగిన ఎన్నికల్లో గౌరవప్రదమైన స్థానాలను సాధించింది. కానీ ఇక్కడే కాంగ్రెస్ పార్టీ గులాబీ పార్టీకి అసలు సిసలైన ప్రజాస్వామ్య విలువలను బోధించింది. ఎందుకంటే తెలంగాణ రాష్ట్రంలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికార దర్పాన్ని పెద్దగా వినియోగించలేదు. గులాబీ పార్టీ మాదిరిగా ఏకపక్షంగా వ్యవహరించలేదు. సాక్షాత్తు ముఖ్యమంత్రి స్వయంగా మీకు మంచి చేసే వాడిని ఎన్నుకోవాలని సూచించారు. మీకు కష్టాలు వస్తే ఆదుకునే వ్యక్తికి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఆ సూత్రాన్నే తెలంగాణ ప్రజలు ఆచరించారు.అందువల్లే అధికార పార్టీకి గొప్పగా చెప్పుకునే స్థానాలు వచ్చాయి. ప్రతిపక్షాలకు గౌరవప్రదమైన స్థానాలు లభించాయి. ఎవరిని కూడా తక్కువ చూపు చూడలేదు తెలంగాణ ఓటర్లు. బిజెపికి బలం ఇచ్చారు. గులాబీ పార్టీకి పునర్జన్మ ఇచ్చారు. అధికార కాంగ్రెస్ పార్టీకి అండదండగా నిలిచారు. ఆమధ్య మహా రాష్ట్ర లో స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో అధికార పార్టీ విజయం సాధించింది. దాదాపు క్లీన్ స్వీప్ చేసేసింది. ఈ విజయాన్ని అక్కడి అధికార పార్టీ గొప్పగా చెప్పుకుంది.ఇక కేరళ రాష్ట్రంలో కూడా జరిగిన స్థానిక ఎన్నికల్లో అధికార పార్టీకి షాక్ తగిలింది. చాలావరకు స్థానాలలో అక్కడి ప్రతిపక్షం విజయం సాధించింది. కొన్ని ప్రాంతాలలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు సత్తా చూపించారు.ఈ రెండు ఉదాహరణలు చాలు స్థానిక సంస్థల ఎన్నికలు ఎలా జరిగాయో చెప్పడానికి. ప్రజలు అయితేనేమో అధికార పక్షానికి లేకుంటేనేమో ప్రతిపక్షానికి ఓట్లు వేస్తున్నారు. తమ ఆగ్రహాన్ని ఏకపక్షమైన తీర్పుగా బ్యాలెట్ బాక్స్ లో వేస్తున్నారు.కానీ తెలంగాణ రాష్ట్రంలో మాత్రం ప్రజలు ప్రజాస్వామ్యాన్ని మాత్రమే కోరుకుంటున్నారు. దీనికి ప్రభుత్వం కూడా తోడు కావడంతో పరిస్థితి చాలా వరకు ఆశాజనకంగా కనిపిస్తోంది. ఉదాహరణకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి ఏకపక్షమైన ఫలితాలు రాలేదు. అలాగని భారత రాష్ట్ర సమితి దారుణంగా ఓడిపోలేదు. చివరికి భారతీయ జనతా పార్టీ కూడా ఇక్కడ సత్తా చూపించ గలిగింది. కేవలం ఉమ్మడి పాలమూరు జిల్లా మాత్రమే కాదు.. దాదాపు తెలంగాణ వ్యాప్తంగా కూడా పరిస్థితి ఇలానే ఉంది.ఏ జిల్లాలో కూడా ఏకపక్షమైన ఫలితాలు అధికార పార్టీకి రాలేదు. అలాగని ప్రతిపక్షానికి ప్రజలు గంప గుత్తగా జై కొట్టలేదు. అధికార పక్షాన్ని గౌరవించారు. ప్రతిపక్షాన్ని భుజం తట్టి నిలబెట్టారు. ఎక్కడ కూడా ఏకపక్షమైన ఫలితాన్ని ఓటర్లు అందించలేదు. అలాగని ప్రతిపక్షాలను చిన్నచూపు చూడలేదు?తెలంగాణ రాష్ట్రంలో సామాజిక చైతన్యం ఎక్కువగా ఉంటుంది. ఇక్కడ ప్రజలు ఎవరిని కూడా భుజాల మీదకి ఎత్తుకొని మోయలేరు. అలాగని కింద కూడా పడేయలేరు. సాధ్యమైనంత వరకు సముచితమైన స్థాయిలో తమ ఓటు హక్కును వినియోగించుకుంటారు. అనేక ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు దీనిని నిరూపించారు. ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల్లో కూడా బలంగా చాటారు. కేరళ రాష్ట్రంలో అత్యధికంగా అక్షరాస్యత ఉంటుంది. మహారాష్ట్రలో ప్రజలకు ఆర్థిక స్థిరత్వం ఎక్కువగా ఉంటుంది. కానీ ఈ రెండు రాష్ట్రాల ప్రజలను మించి తెలంగాణ ప్రజలు వ్యవహరించారు. తమకు తామే సాటి అని నిరూపించుకున్నారు.ఫలితంగా తెలంగాణ అంటేనే విభిన్న తత్వమని మరోసారి నిరూపించారు. 2023 ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీకి భారీగా మెజారిటీ ఇవ్వలేదు. అలాగని గులాబీ పార్టీని తక్కువ చూపు చూడలేదు. ప్రతిపక్షాన్ని గౌరవంగా ఉంచుకుంటూనే.. మార్పు కావాలని కాంగ్రెస్ పార్టీకి జై కొట్టారు. తెలంగాణ ప్రభుత్వం.. తెలంగాణ ప్రజలు వ్యవహరించిన తీరు వల్ల ప్రజాస్వామ్యం గొప్పగా వర్ధిల్లింది. “ఈసారి ఎన్నికలు బాగా జరిగాయి. చాలా స్థానాలలో హంగ్ ఏర్పడింది. ఈ ప్రకారం ఎన్నికల ప్రక్రియ ఎంత గొప్పగా జరిగిందో అర్థం చేసుకోవచ్చని” రాజకీయ విశ్లేషకులు అంటున్నారు..

# క్వింటాల్ మిరప రూ.87,786..

అనంతపురం, ఫిబ్రవరి 14 లక్ష్యం న్యూస్

అనంతపురం జిల్లాలో ఓ మిరప రైతు పంట పండింది. వడ్రవన్నూరుకు చెందిన తిప్పేస్వామి అనే మిరప రైతు డబ్బీ డ్రై మిరపను పండించారు. ఈ మిరప పంటను కర్ణాటకలోని బ్యాడిగి మార్కెట్ తరలించగా.. మార్కెట్లో గురువారం రికార్డు స్థాయి ధర పలికింది. క్వింటాల్ మిర్చి ఏకంగా రూ.87,786 పలికింది. దీంతో రైతును మార్కెట్ అధికారులు, వ్యాపారులు, తోటి రైతులు సన్మానించారు. పూలమాలలు వేసి, స్వీట్లు తినిపించారు.జిల్లాకు చెందిన ఓ మిరప రైతు పంట పండింది. రాయదుర్గం మండలంలోని వడ్రవన్నూరుకు చెందిన తిప్పేస్వామి అనే రైతు పండించిన మిరపకు రికార్డు ధర లభించింది. తిప్పేస్వామి పండించిన డబ్బీ డ్రై మిరప.. రికార్డు స్థాయిలో క్వింటాల్ ధర రూ.87,786 పలికింది. కర్ణాటకలోని హావేరి జిల్లాలో ఉన్న బ్యాడిగి వ్యవసాయ మార్కెట్‌లో తిప్పేస్వామి పండించిన డబ్బీ డ్రై మిరపకాయలు .. ఈ రికార్డు ధర పలికాయి. దీంతో తోటి రైతులు, మార్కెట్ అధికారులు, వ్యాపారులు తిప్పేస్వామికి సన్మానం చేశారు. నాణ్యమైన మిరప పండించారంటూ పూలమాలలు వేసి, స్వీట్లు తినిపించారు. వడ్రవన్నూరు రైతులు సుమారు 2 టన్నుల మిరపను బ్యాడిగి మార్కెట్‌కు తరలించారు. మంచి ధర పలకటంతో మిరప రైతులు సంబరాలు చేసుకున్నారు.మరోవైపు గత రెండేళ్లుగా మిరప రేట్లు చతికిలపడ్డాయి. ఇటీవల మళ్లీ క్రమంగా పెరుగుతున్నాయి. దీంతో మిరప రైతులు సంతోషంలో ఉన్నారు. మిరపలో రకాన్ని అనుసరించి రెండేళ్లతో పోలిస్తే ఈ సారి నాణ్యత ప్రకారం ఒక్కో రకం మిరప రూ.7000 నుంచి రూ.8000 వరకూ పెరిగింది. దీంతో రైతులు ఆశగా ఉన్నారు. మిర్చి ధరలు నేలచూపులు చూడటంతో రెండు ఏళ్లుగా రైతులు నష్టపోయారు. దీంతో ఈసారి మిరప సాగుకు చాలా మంది రైతులు ఆసక్తి చూపించలేదు. దీంతో ఉత్పత్తి తగ్గింది. దీనికి తోడు మధ్యప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాలతో పాటు పొరుగు దేశాలైన పాకిస్థాన్, బంగ్లాదేశ్‌లలోనూ ప్రకృతి వైపరీత్యాలు సంభవించాయి. దీంతో మిరప పంట దిగుబడి మరింత తగ్గింది. దీంతో ఈసారి మిరపకు డిమాండ్ పెరుగుతుందని వ్యాపార వర్గాలు చెప్తున్నాయి.

### డబ్బీ డ్రై మిరపకాయలకు ఎందుకింత డిమాండ్..

మరోవైపు డబ్బీ డ్రై మిరపకాయలకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉంది. వీటిని కర్ణాటకలోని బ్యాతగిరి ప్రాంతంలో ఎక్కువగా పండిస్తారు. నాణ్యమైన, మంచి రంగును కలిగి ఉంటాయి. తక్కువ కారం, ఎక్కువ సువాసన ఉండటంతో డబ్బీ డ్రై మిరపకాయలకు డిమాండ్ ఎక్కువ. డబ్బీ డ్రై మిరపకాయల పొడిని సాంబార్, పచ్చళ్ల తయారీలో ఎక్కువగా ఉపయోగిస్తుంటారు. వీటిలో కూడా ఏ, ఏప్లస్ గ్రేడ్ అనే రెండు రకాలు ఉంటాయి. సాంబార్, మసాలా పొడులు, చట్నీలలో ఎక్కువగా ఈ మిరపకాయల పొడిని ఉపయోగిస్తుంటారు. సాధారణ మిరపకాయలతో పోలిస్తే ముదురు ఎరుపు రంగంలో కాస్త లావుగా ఉండటంతో పాటుగా డబ్బా ఆకారంలో ఉండటంతో వీటికి ఆ పేరు వచ్చింది.




# అన్నామలై... ఏపీ నుంచి రాజ్యసభకు...

విజయవాడ, ఫిబ్రవరి14, లక్ష్యం న్యూస్

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఇప్పుడు అందరి దృష్టి త్వరలో జరగనున్న రాజ్యసభ ఎన్నికలపైనే ఉంది. జూన్ నెలలో ఖాళీ కానున్న నాలుగు స్థానాల కోసం మే నెలలో నోటిఫికేషన్ రానుంది. అధికార కూటమిలో అప్పుడే సమీకరణాలు వేడెక్కాయి. ముఖ్యంగా కూటమిలోని మూడు పార్టీలు ఈ స్థానాలను ఎలా పంచుకుంటాయి? అభ్యర్థులు ఎవరు? అనే అంశంపై రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తికరమైన చర్చ నడుస్తోంది.వచ్చే జూన్ 21తో ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న నలుగురు సభ్యుల పదవీకాలం ముగియనుంది. ప్రస్తుతం అసెంబ్లీలో ఉన్న బలాబలాల దృష్ట్యా, ఈ నాలుగు స్థానాలూ అధికార కూటమికే దక్కడం ఖాయం. ప్రచారం జరుగుతున్న దాని ప్రకారం టీడీపీ 2 స్థానాలు, బీజేపీ ఒకటి, జనసేన ఒక స్థానాన్ని పంచుకునే అవకాశం ఉంది.జనసేన పార్టీకి కేటాయించే ఒక స్థానం కోసం పారిశ్రామికవేత్త లింగమనేని రమేశ్ పేరు దాదాపు ఖరారైనట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పటి నుంచి పవన్ కళ్యాణ్‌కు సన్నిహితంగా ఉండటం, ఆర్థికంగా అండగా నిలవడమే ఆయనకు సానుకూల అంశాలని విశ్లేషకులు భావిస్తున్నారు. పార్టీలో ఇతర నేతలు కూడా ఉన్నప్పటికీ, సామాజిక, వ్యక్తిగత సమీకరణాల దృష్ట్యా పవన్ ఆయనవైపే మొగ్గు చూపుతున్నట్లు సమాచారం.తెలుగుదేశం పార్టీకి దక్కే రెండు స్థానాల్లో ఒకదానికి సానా సతీష్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ప్రస్తుతం ఆయన రాజ్యసభకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. మరోసారి ఆయనకు అవకాశం ఇవ్వాలని చంద్రబాబు యోచిస్తున్నట్లు టాక్. ఇక రెండో స్థానం కోసం టీడీపీలో భారీ పోటీ నెలకొంది. పార్టీ కోసం దశాబ్దాలుగా పనిచేస్తున్న సీనియర్లు, ఇటీవలే పార్టీలో చేరిన కీలక నేతలు ఈ సీటును ఆశిస్తున్నారు. అధిష్టానం మాత్రం సామాజిక సమతుల్యతను దృష్టిలో ఉంచుకుని అభ్యర్థిని ఎంపిక చేసే ఆలోచనలో ఉంది.అయితే బీజేపీ నుంచి ఎవరు ఎంపికవుతారనేది ఇప్పుడు ఆసక్తి రేపుతోంది. ఎవరి అంచనాలకు అందని విధంగా, అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తూ ఓ కొత్త పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఆయనే కె.అన్నామలై. తమిళనాడు బీజేపీ మాజీ అధ్యక్షుడైన అన్నామలైని ఆంధ్రప్రదేశ్ నుంచి రాజ్యసభకు పంపే వ్యూహంలో కేంద్ర బీజేపీ పెద్దలు ఉన్నట్లు సమాచారం. దీని వెనుక బలమైన రాజకీయ కారణాలు ఉన్నాయని విశ్లేషణలు వినిపిస్తున్నాయి.తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల వేడి కొనసాగుతోంది. అక్కడ పార్టీ అధ్యక్ష బాధ్యతల నుంచి తప్పించినందుకు అన్నామలై కొంత అసంతృప్తిగా ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. ఆయనను జాతీయ రాజకీయాల్లోకి ప్రవేశపెట్టడం ద్వారా ఆ అసంతృప్తిని చల్లార్చవచ్చని హైకమాండ్ భావిస్తోంది. మాజీ ఐపీఎస్ అధికారిగా, ముక్కుసూటిగా మాట్లాడే నేతగా అన్నామలైకు దక్షిణాది యువతలో మంచి క్రేజ్ ఉంది. ఆయన రాజ్యసభలో ఉంటే దక్షిణాది సమస్యలపై గళం విప్పే అవకాశం ఉంటుంది. టీడీపీ యువనేత నారా లోకేశ్ కు, అన్నామలైకు మధ్య మంచి స్నేహం ఉంది. గతంలో అన్నామలై ఎన్నికల ప్రచారానికి కూడా లోకేశ్ వెళ్లారు. ఈ నేపథ్యంలో అన్నామలై అభ్యర్థిత్వానికి టీడీపీ నుంచి కూడా ఎటువంటి అభ్యంతరం ఉండే అవకాశం లేదు.మరోవైపు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసినప్పటి నుంచి రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు విజయసాయి రెడ్డి. అయితే ఇటీవల మళ్లీ రాజకీయాల్లో యాక్టివ్ అవుతానని ప్రకటించిన విజయసాయి రెడ్డి పేరు కూడా తెరపైకి వచ్చింది. ఆయన రాజ్యసభకు నామినేట్ అవుతారని కొందరు భావిస్తున్నప్పటికీ, అది బీజేపీ కోటాలో జరుగుతుందా లేదా అన్నది సస్పెన్స్. ఆయన ఇటీవల హిందూ ధర్మం, జాతీయ అంశాలపై చేస్తున్న వ్యాఖ్యలు బీజేపీకి అనుకూలంగా ఉండటం గమనార్హం.







Printed,Published and owned by CHALLA MADHUSUDHANA RAO,and Printed at VEERENDRA GRAPHICSD.NO.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001. Guntur Dist, A.P. and Published at D.No.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001, Guntur Dist, A.P. R.N.I. No. APTEL/2013/48712 Editor : CHALLA MADHUSUDHANA RAO